# కొండపై జోరువాన



తిరుమల, అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:
వరుసగా నాలుగురోజులుగా కురుస్తున్న జోరు వర్షాలకు తిరుమలకొండ జలమయంగా మారింది. బుధవారం మధ్యాహ్నం వరకు విడవకుండా కురిసిన జోరువానలకు జలమయంగా మారింది. ఆలయం ముందుభాగం, పరిసరాలు, మాఢవీధుల్లో వరదనీరు ప్రవహించింది. వర్షాలతో వాతావరణం పూర్తిగా మారడంతో విపరీతమైన చలిగాలులు వీస్తున్నాయి. మళ్ళీ సాయంత్రం నుండి వాన మొదలైంది. భక్తులు చలికి వణుకుతున్నారు. ఆలయం పరిసరాల్లో నీరు నిల్వకుండా బయటకు పంపే చర్యలు తీసుకున్నారు.


# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


## పరవళ్ళు తొక్కుతున్న
# మాల్వాడిగుండం జలపాతం



బంగాళాఖాతంలో అల్పపీడనంతో భారీ వరదలతో శేషాచలం కొండల్లోంచి తెల్లని పాలనురుగులా వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తూ మాల్వాడిగుండం జలపాతం కనువిందుచేస్తోంది. భారీగా కురిసిన వర్షాలకు వరదనీరు ఉధృతంగా కొండల్లోంచి దిగువకు చేరుతోంది.

టి.శ్రీనివాసులు,ఫోటోగ్రాఫర్-తిరుమల

# కుండపోత

## తిరుపతి నగరంలో చెరువులా స్మార్ట్‌సిటీ రోడ్లు లోతట్టు ప్రాంతాలు జలమయం



తిరుపతి, అక్టోబర్ 22ప్రభాతవార్త :
అల్పపీడనం వాయుగుండంగా మారడంతో తిరుపతి నగరంతోబాటు చుట్టుపక్కల మండలాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం ఉదయం నుండి ఎడతెరపిలేని వాన కురిసినా మధ్యాహ్నం నుండి కాస్త తెరపించింది. మళ్ళీ సాయంత్రానికి ఉరుములుమెరుపులతో వాన మొదలైంది. తిరుపతి జిల్లావ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదని సూచించారు. బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తిరుపతి జిల్లాలో అత్యధికంగా తడలో 23.6మిల్లీమీటర్లు వర్షం కురవగా ఏర్పేడులో 23.2, సత్యవేడులో 21.4మిల్లీమీటర్లు, గూడూరులో 14.8, వాకాడులో 10.2, చంద్రగిరి 9.6, వడమాలపేటలో , నారాయణవనంలో 8.4,, రేణిగుంటలో 5.8, పాకాలలో 2.0, , చిల్లకూరులో 8.2, సూళ్ళూరుపేటలో 6మిల్లీమీటర్లు, వెంకటగిరి 5.6, తిరుపతిలో 4.6, రూరల్‌లో 4.8, శ్రీకాళహస్తిలో 2.8, పుత్తూరులో 2.2 , నాయుడుపేట 1.8మిల్లీమీటర్లు వర్షం కురిసింది. రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుపతినగరంలోని ప్రధాన రోడ్లన్నీ జలమయంగా మారాయి. చాలావరకు లోతట్లు ప్రాంతాల్లో ఇళ్ళు నీటమునిగాయి. ఇళ్లలోకి భారీగా వరదనీరుచేరింది. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట తరువాత సూర్యుడు కనిపించాడు. దీంతో వరుణదేవుడు శాంతించినా చలిగాలులు వీస్తున్నాయి. సహాయకచర్యలకు పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక సిబ్బంది రోడ్లపైకి వచ్చారు. ఎక్కడా కూడా ప్రాణనష్టం జరగకుండా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేలా స్పష్టమైన సూచనలు ఇచ్చారు. తిరుపతినగరంలో కపిలతీర్థం, శివజ్యోతినగర్, తిలక్‌రోడ్డు, వివిమహల్‌రోడ్డు, కొర్లగుంట, లక్ష్మీపురం, సంజయ్‌గాంధీకాలనీ, జీవకోన, సుభాష్‌నగర్, రైల్వే కాలనీ, ఎన్జీవోకాలనీ, చంద్రశేఖర్‌రెడ్డికాలనీ, కొత్తపల్లి, సుందరయ్యనగర్, ఆర్టీసి బస్టాండ్, డిఆర్‌మహల్‌రోడ్డు ప్రాంతాల్లో వరదనీరు పొంగి రోడ్లుచెరువులను తలపింపజేశాయి. తిరుపతిలోని డిఆర్‌మహల్‌రోడ్డు, ఆర్‌సిరోడ్డు, వెస్ట్‌చర్చి కూడళ్ళలో రైల్వే అండర్‌బ్రిడ్జిల వద్ద వరదనీరు నిల్వకాకుండా నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య స్వయం పర్యవేక్షణతో అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారు. బుధవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. గురువారం కూడా యధావిధిగా సెలవును ప్రకటించారు.

# వాగులు పొంగే.. వంకలు ఉరికే

## తూర్పున సాధారణానికి మించి వర్షం: జన జీవనం అతలాకుతలం



మోదుగుల పాళెం వద్ద స్వర్ణముఖి నది ఉధృతి, శ్రీకాళహస్తి మండలంలోని ముళ్ళ పూడి గిరిజన కాలనీకి అడ్డు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త
తిరుపతి జిల్లాలోని తూర్పు ప్రాంతాలు ఈశాన్య రుతుపవనాలతో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయి. అక్టోబర్ మాసం సాధారణ సగటు వర్షపాతం 229.3 మిలు కాగా బుధవారం సాయంత్రం 2, అందిన సమాచారం మేరకు 430.8మిమీల వర్షపాతం నమోదైంది. అయితే ఈ నెల 21 ఉదయం వరకు 262.4 మిమీలు కాగా 21 ఉదయం నుంచి 22 ఉదయం వరకు 168.2 మి.మీలు వర్షం నమోదైంది. మంగళవారం మధ్యాహ్నం 1.30 నుంచి 3.00 గంటల వరకు కురిసిన వర్షం వృద్ధులను సైతం ఆశ్చర్యపరచింది. దాంతో ఎక్కడి వాగులు వంకలు నిండి పొర్లి పారుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడక్కడా గ్రామాల్లో పూరి గుడిసెలు కూలుతున్నట్లు సమాచారం. ఇక శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలంలోని పలు ప్రాంతాలకు రాకపోకలు స్థంభించాయి. స్వర్ణముఖి ఉధృతంగా ప్రవహిస్తూ మోదుగుల పాళెం వద్దఅడ్డుకుంది. దాంతో పరమ పవిత్రమైన గుడిమల్లంకు భక్తులు రావద్దని నిర్వాహకులు నిర్ణయించారు. ఇక శ్రీకాళహస్తి మండలంలోని పలు ప్రాంతాల్లో రాకపోకలకు వాగులు అడ్డుకున్నాయి. ఇక బుచ్చినాయుడు కండ్రిగ వద్ద రాకపోకలకు అంతరాయం కల్గింది. కాగా తొట్టంబేడు మండలంలోని పలు ప్రాంతాలకు వాగులు అడ్డుకొని రాకపోకలు స్థంబించాయి. ఇక ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎక్కడ వాగులు అడ్డుకుంటాయో అక్కడ పోలీసులు అప్రమత్తమయ్యారు. వాగుల వద్దనిఘా ఏర్పాటు చేసారు. బుధవారం ఉదయం నుంచి శ్రీకాళహస్తిలో జనసంచారం స్థంబించింది.



తొట్టంబేడు మండలంలోని దుస్థితి

# వరుస అల్పపీడనాలతో అప్రమత్తం

- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- వర్షాలతో నష్టం జరిగితే 94910 77325, 08572 242777 నెంబర్లకు సమాచారం
- నేడు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవులు
- కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త:
నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడుతున్న వరుస అల్పపీడనాలతో జిల్లా వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ హెచ్చరించారు. వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వుండటానికి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వర్షాలతో క్షేత్ర స్థాయిలో ఎక్కడైనా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటే సత్వరం కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే క్షేత్ర స్థాయిలో అధికారులు వచ్చి సహాయ సహకారాలు అందిస్తారన్నారు. కలెక్టరేట్‌లో భారీ వర్షాలకు ప్రజల సహాయార్థం 94910 77325, 08572 242777 నెంబర్లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఈ నెంబర్‌కు అవసరమైన వారు డయల్ చేసి సహాయం కోరాలన్నారు. జిల్లా అధికారుల నుండి క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వుండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు, నదులు, చెరువులు పొంది పొర్లు తున్నాయని, పిల్లలను వాటి వద్దకు వెళ్ళనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు నమోదు అవుతున్న నేపథ్యంలో గురువారం సైతం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# తడిసి ముద్దయిన సూళ్లూరుపేట

## కాళంగినది పరవళ్లు.. నీట మునిగిన పంట పొలాలు



సూళ్లూరుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త
మూడురోజులుగా భారీ వర్షాలకు కాళంగినది పొంగి ప్రవహిస్తోంది. దీనికితోడు పక్కనే ఉన్న పాముల కాలువ ఉధృతంగా ప్రవహించడంతో చుట్టుపక్కల ఉన్న పంట పొలాలు మొత్తం నీటమునిగాయి. కొన్ని పొలాల్లో ఇప్పటికే నార్లు వేసి ఉండటంతో రైతులు పెద్దఎత్తున నష్టపోయే అవకాశం ఉంది. అలాగే వర్షం ప్రభావంతో సూళ్లూరుపేట పట్టణంలోని రోడ్లన్నీ ధ్వంసమయ్యాయి. గత సంవత్సరం పట్టణ నడిబొడ్డులో వేసిన ఆర్‌అండ్‌బి రోడ్డు పెద్ద గుంటలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. మండల పరిధిలోని దొండకాలువ, మల్లి కాలువ, నెర్రికాలువలు పొంగి ప్రవహించడంతో కొన్ని చోట్ల గ్రామాలకు రోడ్లు తెగిపోయాయి. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. కుండపోతగా కురిసిన వర్షంతో మండలంలో జనజీవనం స్తంభించింది. తూర్పుపల్లె అయిన కొరిడి, దామరాయి, రాగన్నపట్టెడ పంచాయతీల్లో వర్షం ప్రభావంతో ఆ గ్రామాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. లోతట్టుప్రాంతాలైన వట్రపాలెం, గమండ్లవీధి, బాపూజీ కాలనీ తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఆర్డీఓ కిరణమ్మయి, తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడులు లోతట్టు ప్రాంతాలను ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు కంట్రోల్ రూంను స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.

# ఎడతెరిపిలేని వర్షం... జలదిగ్బంధనంలో 60 గ్రామాలు



సోమల అక్టోబం 22 (ప్రభాతవార్త)
గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షం నాలుగు రోజులు క్రితం కుంభవృష్టి వెరసి సోమల మండలంలోని దాదాపు 60 గ్రామాలు ఇంకా బయట ప్రపంచంతో సంబంధం లేకుండా జలదిగ్బంధనంలోని ఉన్నాయి. సోమల నుంచి ఆరు పంచాయతీలకు వెళ్లే రహదారి సరస్వతీపురం వద్ద కల్వర్టు తెగిపోవడంతో నాలుగు రోజుల క్రితం పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. అలాగే పల్లెల వెంబడి వచ్చే మరో రహదారి తుగడం వారి పల్లి వద్ద కట్టపై వెళ్తున్న రహదారి గండి పడడంతో పూర్తిగా వాహనాలు వెళ్లడం నిలిచిపోయాయి. నిత్యం వేలాదిమంది వెళ్లే ఈ రహదారి పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. అలాగే పల్లెలకు వెళ్లే వంతెనలు కూడా కూలిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
# అప్రమత్తంగా ఉండాలి
## ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అమరావతి నుంచి హోమ్ మంత్రి అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, డిఆర్‌ఓ నరసింహులు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్ హోం మంత్రికి వివరిస్తూ.. ఈశాన్య రుతుపవనాల ప్రభావం వలన జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి సూళ్లూరుపేటలో ఎక్కువ శాతం వర్షపాతం నమోదయిందని, తడ, వాకాడు, కోట తీర ప్రాంతంలో కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు అక్కడ పరిస్థితిని తెలుసుకోవడం పాటు పునరావాస హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడుతూ.. భారీ వర్షం కారణంగా జిల్లాల్లో ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి విద్యుత్తు అంతరాయం లేకుండా సంబంధిత శాఖ వారు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

## పుంగనూరు
# ఉపాధి పనులపై విజిలెన్స్

- ఎంపీ మిధున రెడ్డి ఫిర్యాదుతో తనిఖీలకు సిద్ధం
- ఏడాదిలో రూ 65 కోట్లు పనులు - ఏమి జరుగుతుంది..
- గుబులు గుబులుగా.. ఉపాధి సిబ్బంది..
- నేటి నుంచి మండలాల్లో తనిఖీలు

కల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త
పుంగనూరు నియోజవర్గంలోని ఆరు మండలాల్లో ఉపాధి హామీ పథకం పనులు తనిఖీకి రాష్ట్ర విజిలెన్స్ బృందం సిద్ధమైంది. పుంగనూరు నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకం పనుల్లో భారీగా అవినీతి అక్రమాల జరిగాయని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో. డ్వామా. రాష్ట్ర అధికారులు తనిఖీలు చేపట్టాలని విజిలెన్స్ బృందానికి ఆదేశించారు. పుంగనూరు నియోజకవర్గంలోని పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచర్ల మండలాల్లో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు, రూ. 65 కోట్లు పనులు జరిగాయి. ఇందులో అత్యధికంగా పులిచెర్ల మండలంలో రూ 16 కోట్లు. రొంపిచర్ల మండలంలో రూ. 15 కోట్లు పనులు జరిగాయి. ఈ పనులలో పెద్ద ఎత్తున అక్రమాల చోటుచేసుకున్నాయని కూలీల బదులు యంత్రాలతో పనులు చేశారని ఫిర్యాదు చేయడంతో పూర్తిస్థాయి తనిఖీలకు విజిలెన్స్ బృందాన్ని నియమించారు. విజిలెన్స్ బృందానికి ఉపాధి సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ శాంతారావు ను నియమించారు. అధికారి శాంతారావు ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా ఉపాధి హామీ పథకం ఏపీ డి మల్లికార్జున, 28 మంది సభ్యుల బృందం 6 మండలాల్లో జరిగిన పనులను క్షుణ్ణంగా తనిఖీ చేయనున్నారు. ఇందులో భాగంగా పుంగనూరు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం 6 మండలాల ఉపాధి హామీ పథకం రికార్డులను తనిఖీ అధికారులు తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో బుధవారం నుంచి తనిఖీల చేపట్టనున్నారు. గతంలో ఇంత పెద్ద స్థాయిలో ఒకేసారి నియోజకవర్గ వ్యాప్తంగా తనిఖీ చేపట్టిన దాఖలాలు లేవు. మొట్టమొదటిసారిగా చిత్తూరు జిల్లా పుంగనూరు మండలంలో ఆరు మండలాల్లో ఉపాధి హామీ పథకం పనులు తనిఖీలు చేపట్టడంతో ఉపాధి సిబ్బంది ఏమి జరుగుతుందని గుబులు గుబులుగా ఉంటున్నారు.

# సిండికేట్‌గా బియ్యం స్మగ్లర్లు !

## చోద్యం చూస్తున్న పోలీస్ శాఖ విఫలమవుతున్న ఎస్‌బి, విజిలెన్స్‌శాఖలు

పుత్తూరు, అక్టోబరు 22 ప్రభాతవార్త :
పుష్ప సినిమాలో పద్ధతులను తూర్పు మండలాల్లోని బియ్యం స్మగ్లర్లు అనుసరిస్తున్నారు. అక్కడక్కడ...ఒకరితో ఒకరికి సంబంధం లేకుండా ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తే లాభం వుండదని, అందరూ కలిసి సిండికేట్‌గా మారి చేస్తే అత్యధిక లాభాలు సంపాదించవచ్చని పుష్ప సినిమాల్లో చూపించారు. అదే పద్ధతిని ఫాలో అవుతూ తూర్పు మండలాల్లోని బియ్యం స్మగ్లర్లు సిండికేట్‌గా మారుతున్నారు. తూర్పు మండలాల్లోని నియోజకవర్గాల్లో ఎవరికి వారే బియ్యం స్మగ్లింగ్ చేయడం వల్ల తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందరూ కలిసి సిండికేట్‌గా మారితే బాగుంటుందని పోలీస్ శాఖలోని అన్ని విభాగాలను ఎంచక్కా మేనేజ్ చేయవచ్చని సూళ్లూరుపేటకు చెందిన ఒక వైసిపి యువ నాయకుడు ప్రతిపాదించారు. ఒకరిద్దరు మినహా స్మగ్లర్లంతా దీనికి ఒకే చెప్పేశారు. ఇక మిగిలింది... సమిష్టి కృషితో స్మగ్లింగ్ చేయడమే.

### నారాయణవనంలో సిండికేట్ సమావేశం

నగరి నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వంలో యదేచ్ఛగా జరిగిన బియ్యం స్మగ్లింగ్‌కు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డుకట్ట పడింది. వరుస దాడులు, కేసులతో నియోజకవర్గంలో బియ్యం స్మగ్లింగ్ చేసే వ్యక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జైళ్ల పాలయ్యారు. ఈ ప్రభావం సత్యవేడు నియోజకవర్గంలోని మండలాలతో పాటు కార్వేటినగరం లాంటి ఇతర తూర్పు మండలాలపై కూడా పడింది. దాంతో చాలా వరకూ స్మగ్లింగ్ చేయడానికి ఎవరూ సాహసించలేదు. అయితే మండలాల్లో ఇంటింటికీ తిరిగి రేషన్ బియ్యం సేకరించి స్మగ్లర్లకు ఇచ్చే వ్యక్తులు తాము సేకరించిన బియ్యం ఎవరికి ఇవ్వాలో తెలియక, రహస్యంగా దాచలేక సతమతమవుతున్నారు. స్థానిక స్మగ్లర్లు చతికిలపడిన నేపథ్యంలో సూళ్లూరుపేటలోని వైసిపికి చెందిన ఒక యువ నాయకుడికి ఈ సిండికేట్ ఆలోచన వచ్చింది. ఇప్పటికే సూళ్లూరుపేట నియోజకవర్గంతో పాటు



జాతీయ రహదారి పక్కన బహిరంగంగా బియ్యం తరలిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తిలో కూడా ఈయన బియ్యం స్మగ్లింగ్ చేస్తున్నారు. గత నెలలో ఈ నాయకుడు తూర్పు మండలాల్లోని ఒకరిద్దరు వైసిపి నాయకుల సహకారంతో నారాయణవనం మండలంలో ఒక రహస్య సమావేశం నిర్వహించారు. దీనికి సత్యవేడు, బి.ఎన్.కండ్రిగ, పిచ్చాటూరు, నాగలాపురం, పుత్తూరు, వడమాలపేట తదితర మండలాల్లో బియ్యం సేకరించేవారు. చిన్న స్మగ్లర్లు హాజరయ్యారు. సిండికేట్‌గా మారి బిజినెస్ చేద్దామని చేసిన ప్రతిపాదనను దాదాపుగా అందరూ అంగీకరించగా, నలుగురైదుగురు మాత్రం మా ప్రాంతానికి వచ్చి నీ రుబాబు ఏంటని ఎదురుతిరిగారు. మర్యాదగా ఒప్పుకుంటే సిండికేట్‌లో వుంటారు, లేకపోతే అక్రమంగా బియ్యం రవాణా చేయకుండా అడ్డుపడతాం, అవసరమైతే పోలీసులతో దాడులు చేయిస్తాం అని బెదిరించారు. తమతో కలిసి వస్తే ఏ సమయంలో బియ్యం రవాణా చేస్తే సులువుగా నెల్లూరు వరకూ రావచ్చో చెబుతామంటూ...టైమ్ స్లాట్ అవకాశం కూడా ఇచ్చారు. దాంతో ఒకరిద్దరు మినహ అందరూ అంగీకరించినట్టు కనిపిస్తోంది. ఇటీవల పుత్తూరు మండలంలోని తడుకు గ్రామం వద్ద జాతీయ రహదారిపై బియ్యం స్మగ్లింగ్ చేస్తున్న మినీ లారీ మరమ్మతుకు గురైంది. దాంతో అప్పటికపుడు మరో లారీని తీసుకువచ్చి జాతీయరహదారి పక్కనే బహిరంగంగా భయం, బెరుకు లేకుండా రేషన్ బియ్యం బస్తాలను ఆ లారీలోకి లోడ్ చేశారు. దీనిని బట్టి సిండికేట్ కార్యకలాపాలు ప్రారంభమైనట్టు తెలుస్తోంది.

### ఎస్‌బి, విజిలెన్స్ ఏం చేస్తున్నాయి ?

పోలీస్‌స్టేషన్లలోని సిఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్లకు రెగ్యులర్ డ్యూటీలు వుంటాయని అనుకుందాం. కాని సమాజంలో గుట్టు చప్పుడు కాకుండా జరిగే ఇలాంటి స్మగ్లింగ్ సిండికేట్ వ్యవహారాలను కనిపెట్టాల్సిన స్పెషల్ బ్రాంచ్, విజిలెన్స్ శాఖలు ఏం చేస్తున్నాయో అర్థం కావడం లేదు. ఎస్‌బిలోని కింది స్థాయి సిబ్బంది సహకారం వుందని ఆరోపణలు వుండనే వున్నాయి. అయితే స్థానిక పోలీస్‌స్టేషన్లలోని అధికారులకు, సిబ్బందికి స్మగ్లింగ్ వ్యవహారాలు తెలియవని కాదు. ప్రతి రోజు స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించే సిబ్బందికి బియ్యం స్మగ్లింగ్ ఎవరు చేస్తున్నారో కచ్చితంగా తెలిసే వుంటుంది. అయినా ఎందుకు చేతులు కట్టుకుని కూర్చున్నారో ఉన్నతాధికారులకు తెలియాలి. ఇంటింటికీ వెళ్లి సేకరించినపుడు ఒక కేజీ రేషన్ బియ్యానికి 17 రూపాయలిస్తారు. వీధులు, గ్రామాల్లో సేకరించిన బియ్యాన్ని మండల స్థాయిలో వున్న వ్యక్తులు నియోజకవర్గ స్థాయి వ్యక్తులకు ఇస్తారు. దానికి గాను వారికి కేజీకి రెండు లేదా మూడు రూపాయలకు కలిసి 19 లేదా 20 రూపాయలిస్తారు. నెల్లూరు మీదుగా కాకినాడ పోర్ట్‌కు, చిత్తూరు మీదుగా కర్ణాటకకు రేషన్ బియ్యాన్ని తరలిస్తారు. బియ్యంతో మద్యం తయారు చేసే కంపెనీలకు కూడా బియ్యం వెళుతుంది. రైస్ వైన్‌కు ఆసియాలోని చాలా దేశాల్లో గిరాకీ వుంది. ఒక పది నుంచి 15 ఏళ్లుగా బియ్యం స్మగ్లింగ్‌లో వున్న నియోజకవర్గ స్థాయి స్మగ్లర్లు కోట్ల రూపాయల ఆస్తులు పోగేశారంటే బియ్యం స్మగ్లింగ్‌లో ఎంతెంత ఆదాయం వుందో అర్థమవుతోంది. కొస మెరుపు ఏంటంటే ఈ స్మగ్లింగ్‌కు సంబంధించిన ప్రభుత్వ శాఖలకు ప్రతినెలా 50నుంచి లక్షవరకూ మామూళ్లు అందుతాయని ప్రచారంలో వుంది.

## కాణిపాకంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కాణిపాకం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:





ప్రస్తుత వర్షాకాల పరిస్థితుల దృష్ట్యా అంటు రోగాలు ప్రబలకుండా కాణిపాకం దేవస్థానం పరిసరాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కాణిపాకం ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన శానిటేషన్ సిబ్బందితో కలసి దేవస్థానం పరిసరాలను సుడిగాలి పర్యటన ద్వారా పరిశీలించారు. వర్ష ప్రభావంతో నీళ్ళు నిలుస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున దేవస్థానం పరిసరాల్లో ఎక్కడా వర్షపు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని సంభందింత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అలాగే స్థానిక బస్టాండు, టాయిలెట్స్, కళ్యాణకట్ట తదితర ప్రాంతాలను పరిశీలించి ఆయా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ,ఏఈలు అరవింద్, పవన్, దుర్గ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొయ్య గిరిజనులకు భోజనం సరఫరా

తొట్టంబేడు,అక్టోబర్ 22 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలం మండలాధ్యక్షురాలు నిర్మల, ఉమ్మడి చిత్తూరుజిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు తనయుడు ఉన్నం చెంచుచరణ్‌సాయి జన్మదిన సందర్భంగా బుధవారం సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. పొయ్య గిరిజన కాలనీ వాసులు వర్షాలతో సతమతమౌతున్నారు. వారికి రేషన్ కార్డుల్లేదు. ప్రభుత్వ పథకాలు ఏవీ అందుబాటులో లేదు. దాంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సుమారు 200 కుటుంబాలకు భోజన వసతి కల్పించారు. అలాగే అభయక్షేత్రంలో వృద్ధులు వికలాంగులకు భోజన వసతి అందించారు. ఆయనకు మండలంలోని పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## దొమ్మరపాళెం వద్ద వాగును పరిశీలించిన దామోదరం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త



భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు గ్రామాలకు రాకపోకలు స్థంభించాయి. శ్రీకాళహస్తి పొలిమేంల్లోని దొమ్మరపాళెం వద్ద కాలువతో రాకపోకలు స్థంబించాయి. బుధవారం ఇక్కడ ఎస్ఐ అరుణాచలం, వీఆర్ఓ వెంకటరమణలతో కలసి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దామోదర్‌రెడ్డి పరిస్థితిని సమీక్షించారు. వరద ఉధృతి దృష్ట్యా ఇక్కడ రాకపోకలను ముందు జాగ్రత్త చర్యగా మూసివేసినట్లు వీఆర్ఓ దామోదర్‌రెడ్డికి తెలిపారు. అయితే వాగుకు అవతల ఉన్న దొమ్మపాళెం ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు సురక్షితంగా ఉండాలనే భావంతో రాకపోకలను స్థంభింపజేసినట్లు అధికారులు వివరించారు. వర్షాలకు గ్రామాల్లో పరిస్థితిని క్షేత్రస్థాయిలోల కాంగ్రెస్ నాయకులు దామోదరం రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్రరెడ్డి, శంకర్,పురుషోత్తం, అరుణ్,చరణ్, సాధిలు పర్యటించారు

## శివయ్య సేవలో హైకోర్టు జడ్జి

శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరుని సేవలో బుధవారం రాష్ట్ర హైకోర్టు జడ్జి సిహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్ కుటుంబసభ్యులతో పాల్గొన్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో ప్రోటోకాల్ ఎఇఓ మోహన్ స్వాగతం చెప్పారు. ఆలయంలోని స్వామి అమనమవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందించారు. వారికి స్థానిక కోర్టు జడ్జిలు అడిషనల్‌జిల్లా జడ్జి శ్రీనివాస్‌నాయక్, సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి అడినల్ జూనియర్ జడ్జి కృష్ణప్రియ,కోర్టు సిబ్బంది స్వాగతం పలికారు. ఏర్పాట్లను ఎఇఓలు మోహన్,విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులునాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి, ఎపిఆర్ఓ రవిలు పర్యవేక్షించారు.

## తొట్టంబేడు మండలంలో రాకపోకలకు అంతరాయం

తొట్టంబేడు,అక్టోబర్ 22 ప్రభాతవార్తతొట్టంబేడు



మండలంలో ఒక్కరోజులో 180 మి.మీల వర్షపాతం నమోదైంది. దాంతో జనజీనం అస్తవ్యస్తంగామారింది. ఇటు బుచ్చినాయుడుకండ్రిగ, అటు కెవిబిపురం మార్గాల్లో వాగులు వంకలు పొంగటంతో రాకపోకలకు అంతరాయం కల్గింది. శ్రీకాళహస్తి నుంచి కెవిబిపురానికి వెళ్ళె మార్గంలో పవనివారి కండ్రిగ వద్ద వాగు పొంగటంతో రాకపోకలు స్థంభించాయి. కాగా బుచ్చినాయుడు కండ్రిగ మార్గంలో చిట్టత్తూరు మార్గంలో వాగులతో రాకపోకలు స్థంభించాయి. ఈ సందర్భంగా అధికార గణం స్పందించింది.సిఐ తిమ్మయ్య వారి సిబ్బంది వాగులవద్ద పహరా కాచారు. ఎవ్వరూ దిగకుండా ముందుజాగ్రత్త పడ్డారు. ఇక కాళంగి వెళ్ళె ప్రధాన రహదారిలో చిట్టత్తూరు కాజ్‌వేపై నీరు పొంగటంతో వాహనాల రాకపోకలతకు తీవ్రఅంతరాయం కల్గింది.ఇక్కడ దారికి తాటిమాను అడ్డం పెట్టి హెచ్చరించారు.రౌతు సూరమాలలోని గిరిజన,దళిత కాలనీల్లోని ఇళ్ళలోకి నీరు చేరింది. దాంతో కాలనీ వాసులు నిరాశ్రయులయ్యారు.గ్రామంలో వీధులు జలమయమయ్యాయి.ఎల్‌ఐసి కాలనీలో వర్షపు నీరు నిలిచి అస్తవ్యస్తంగా మారింది.ఈ సందర్భంగా తహశీల్దార్ బారతి ఎప్పటి కప్పుడు పరిస్థితులను వీఆర్‌ఓలు,గ్రామ కార్యదర్శులు,సచివాలయ సిబ్బందితో సమీక్షించుకుంటున్నారు.

## వర్షం నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

– లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**తిరుపతిరూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా వంకలు, వాగులు పొంగి పోర్లుతున్నాయి. అనేక గ్రామాల వీధులలో వరదనీరు ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలలో ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటించి, ధైర్యం చెప్పారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం ఉమ్మడి మంగళం పంచాయతీలలో వరద ప్రభావిత ప్రాంతాలలో ఎమ్మెల్యే నాని పర్యటించారు. విద్యానగర్, కెబిఆర్ గంగాదేవి ఎస్టీ కాలనీలోని వరద ప్రభావిత ప్రాంతాలను మండలస్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో పంచాయతీ అధికారులు, మండల అధికారులు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణి చేసారు.

***చెర్లో ఇండ్లను ఖాళీ చేయండి*** భారీ వర్షాల నేపథ్యంలో చెర్లోపల్లి గ్రామ పంచాయతీనిలోని చెర్లో ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలని పంచాయతీ కార్యధర్శి లోకేష్ కోరారు. ముంపు ప్రాంతాల ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించనున్నట్లు తెలిపారు.

## 2047 నాటికి 50 శాతం పచ్చదనం

– విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరు మొక్కల పెంపుకు చర్యలు

– కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మిషన్ హరిత ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా 2047 సంవత్సరం నాటికి 50 శాతం పచ్చదనం సాధించడానికి పక్కాగా ప్రణాళికలు రచించి అమలు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన హరిత ఆంధ్రప్రదేశ్‌పై అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 50 శాతం అటవీ విస్తీర్ణం సాధించడానికి పచ్చదనం పెంపొందిచే కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా, మండల, గ్రామ స్థాయి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ప్రస్తుతం పచ్చదనం 34 శాతం వుందని, నిర్ధేశించిన లక్ష్యంకు వున్న అంతరంను తగ్గించడానికి ముమ్మరంగా కృషి చేయాలన్నారు. అటవీ విస్తీర్ణం పెంపుపై మొక్కలు క్షీణత జరిగిన ప్రాంతాలు, సహాయక సహజ పునరుత్పత్తి ద్వారా తక్కువ సాంద్రత గల అధిక వాటిని అప్‌గ్రేడ్ చేసేలా చూడాలన్నారు. అలాగే చిత్తూరు జిల్లా అంతటా రోడ్ల ప్రక్కన, కాలువ గట్లు, రైల్వే మార్జిన్లు, రెవెన్యూ భూములు, సంస్థాగత భూములు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, ప్రభుత్వ సముదాయాలు, రెవెన్యూ బంజరు భూములు, చెరువు గట్లలో విస్తృతంగా మొక్కలు నాటించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. మొక్కలు పెంపకానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులను వినియోగించుకోవాలన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి సుబ్బరాజు మాట్లాడుతూ మొక్కలు పెంపకంకు సంబంధించి ఆన్‌లైన్ పోర్టర్లు, మొబైల్ యాప్‌లు, జియో ట్యాగింగ్, స్థానిక సంస్థల పర్యవేక్షణను ఉపయోగించుకుని మొక్కల పెంపకం పర్యవేక్షణను పక్కాగా చేపట్టాలన్నారు. చిత్తూరు జిల్లాలో ట్రీ అవుట్ సైడ్ ఫారెస్ట్, అగ్రో ఫారెస్ట్రీ పాలసీ, ప్రైవేటు భూములు, రెవెన్యూ బంజరు భూములు, ట్యాంక్ ఫోర్‌షోర్ ప్రాంతాలు, కొండలు, సంస్థాగత భూములను ఉపయోగించడం ద్వారా రిజర్వ్ అడవులను మించి పచ్చదనంను విస్తరించడంపై దృష్టి పెట్టవచ్చునన్నారు. డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ జి.జ్ఞాన ప్రకాష్‌రాజు, జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, డ్వామా పిడి రవికుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మీ, మున్సిపల్ కమీషనర్‌నరసింహప్రసాద్, కుప్పం, పలమనేరు మున్సిపల్ కమీషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో మోస్తరు వర్షాలు

కుప్పం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

బంగాళాఖాత ంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కుప్పం నియోజకవర్గంలో బుధవారం మోస్తరు వర్షాలుకురిశాయి. ఉదయం నుంచి వర్షం మొదలైంది. మధ్యాహ్నం కొంతమేర తెరపి ఇచ్చాక మరలా సాయంత్రం నుంచి వర్షం మొదలైంది. వర్షం కురుసూ ్తనే ఉండడంతో చిరు వ్యాపారులు కొంత ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం ఆదేశాలతో నియోజకవర్గంలో పాఠశాలలు మూతపడ్డాయి.

## గ్రంథాలయాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల

కుప్పం,అక్టోబర్ 22 ప్రభాతవార్త



కుప్పం పట్టణ నడిబొడ్డున ఉన్న గ్రంథాలయాన్ని బుధవారం ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. గ్రంథాలయానికి వచ్చే వారి వివరాలు రిజిస్టర్‌లో తెలుసుకున్నారు. ప్రస్తుతం కురుస్తున్నవర్షాలకు గ్రంథాలయ భవనం ఉరుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా సాధ్యమైనంత త్వరగా తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఉదయం రాష్ట్ర గ్ర ంధాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి లైబ్రరీని పరిశీలించారు. కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్‌ప్రతాప్‌కుమార్,గ్రంథాలయ అధికారిణి సత్యవాణి పాల్గొన్నారు.

## నేడు కూడా పాఠశాలలకు సెలవు

కుప్పం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

జిల్లాలో భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్నిప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు 23వతేదీ గురువారం కూడా సెలవుదినంగా ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ప్రకటనలో పేర్కొన్నారు. డివైఇఒలు, ఎంఇఒలు, హెచ్‌ఎంలు జిల్లా కలెక్టరు వారి ఆదేశాలు పాటించి తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## హంద్రీ-నీవా నీటికి గేటు ఏర్పాటుకు చర్యలు

శాంతిపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని నిమ్మనపల్లి హంద్రీ–నీవా కాలువ వద్ద గేటు ఏర్పాటు చేసే అంశాన్ని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్తామని టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక నేతలతోకలసి కాలువను పరిశీలించారు. నిమ్మనపల్లి కాలువ వద్ద గేటు ఏర్పాటుచేస్తే కొలమడుగుతో పాటు మరో 1చెరువులు నిండే అవకాశం ఉందన్నారు. అలాగే ఐదు గ్రామ పంచాయతీలు,మూడు మండలాలకు నీరు చేరుతుందన్నారు.నేతలుజనార్ధనరెడ్డి, విశ్వనాథనాయుడు, మణి,చంద్ర, రాజేంద్ర పాల్గొన్నారు.

## వైకాపా బలోపేతానికి గ్రామ కమిటీలు

శాంతిపురం, అక్టోబర్ 22ప్రభాతవార్త



గ్రామస్థాయిలో వైకాపా బలోపేతానికి గ్రామ కమిటీలుఏర్పాటుచేస్తున్నట్లు వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి మండల కన్వీనర్‌దండపాణి పేర్కొన్నారు. బుధవారం చిన్నారిదొడ్డి, 121పెదూ ్దరులో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా చిన్నారిదొడ్డి అధ్యక్షుడిగా మునెప్ప, ప్రధాన కార్యదర్శులుగా నాగరాజు,జగపతి, వెంకటేష్, బీరాశేఖర్‌ను ఎన్నుకున్నారు. 121 పెద్దూరు అధ్యక్షుడిగా సుబ్రమణ్యంరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా చలపతి,వెంకటాచలపతి, ధను ంజయరెడ్డి,గోపాల్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో కృష్ణ మూర్తి, చలపతి పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త

పులిచెర్ల మండలంలో ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ జయసింహ అన్నారు. వాతావరణ శాఖ సమాచారం మేరకు బుధవారం, గురువారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అందువల్ల ప్రజలు వాగులు వంకలు, చెరువులు వద్దకు పోరాదన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, మండలంలోని ప్రజలకు ఏదైనా వర్షాల వల్ల ఇబ్బంది ఎదురైతే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రజలు. అప్రమత్తంగా ఉంటూ, విపత్తులు, జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులను నీటి దగ్గరకి పంపరాదని సూచించారు.

## తలకోన ఏరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన ఎంపిడిఓ, ఎస్ఐ

యర్రావారిపాలెం, అక్టోబర్ 22, ప్రభాత వార్త



యర్రావారి పాలెం మండలంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో యర్రావారిపాలెం ఎంపిడిఓ మదన్ మోహన్ రాజు, ఎస్ఐ బాలకృష్ణ ఉధృతం గా ప్రవహిస్తున్న తలకోన ఏరువాగును సందర్శించారు. వీరితో పాటు ఆయా శాఖ సిబ్బంది ఉన్నారు. ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని చూసి అక్కడ ఎవరు ఉధృతితగ్గే వరకువెళ్ళకూడదని జాగ్రత్త గా ఉండాలని సూచనలు చేశారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే అధికారులు స్పందించేందుకు సిద్ధంగా వున్నారని తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయడంతో సమీప గ్రామాలప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. అధికారులతో పాటు కోటకాడపల్లి పంచాయతీ సెక్రటరీ కృష్ణ కాంత్, టిడిపి మండల అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాధ, కో క్లస్టర్ ఇంచార్జ్ బాలకృష్ణమ నాయుడు, యూనిట్ ఇంచార్జ్‌లు నిరంజన్, చిన్నపరెడ్డి, ఉదయ్ పాల్గొన్నారు.

## భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.. అప్రమత్తంగా ఉండాలి

తహశీల్దార్ రమేష్ బాబు

పూతలపట్టు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలో బంగాళాఖాతంలోని తీవ్ర వాయుగుండం తుఫానుగా బలపడింది రాష్ట్ర వ్యాప్తంగా వస్త్రాలు అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉంది వీఆర్వోలు అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్ రమేష్ బాబు ఆదేశించారు. ఆయన వీఆర్వోల, సర్వేరులతో మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నయని రాకపోకలు నిలిచిపోయాయని వర్షాలు కురుస్తున్న కారణంగా మండల ప్రజలు అప్రమితంగా ఉండాలని సూచించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు అత్యవసరమైన సందర్భంలో తప్ప బయటకు వెళ్లకండని బలమైన ఈదురుగాలు వీచే అవకాశం చెట్ల కింద నిలబడరాదు సూచించారు. మెరుపులు ఉన్న సమయంలో మొబైల్ ఫోన్లో లేదా ఎలక్ట్రానిక్ పరికరాలు ఉపయోగించ వద్దు, విద్యాసంస్థలు వారు కూడా వర్షపాతం తగిన తర్వాత విద్యార్థులను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చాలని కోరారు. వాగులు వంకలు దగ్గరకు పోకుండా జాగ్రత్తగా ఉండాలని గ్రామాలలో వీఆర్ఓలు తెలియజేయాలన్నారు.

## పేదల పక్షపాతి ప్రజా కలెక్టర్ ఎస్ ఆర్ శంకరన్ జన్మదిన వేడుకలు

పూతలపట్టు, అక్టోబర్ 22, ప్రభాతవా ర్త



బడుగు బలహీన వర్గాల బాంధవుడు ఆదివాసీల అభ్యున్నతకు కృషిచేసిన ప్రజా కలెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్ ఆర్ శంకరన్ జన్మదిన వేడుకలు సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలుర వసతి గృహం పి. కొత్తకోట నందు చిత్రపటానికి పూలమాలలు వేసి వసతి గృహ విద్యార్థులు వసతి గృహ సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారి జయంతి వేడుకలు నిర్వహించి నివాళులు అర్పించారు. బుధవారం ఉమ్మడి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ శాఖలు ఏర్పడ్డాయి అంటే దాని కృషి ఎస్ ఆర్ శంకరన్ ఐఏఎస్ చలవేనని గుర్తు చేసుకొని ఆయన జన్మదినాన్ని జరుపుకున్నామన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే

పూతలపట్టు, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని భీమా నది పరివాహక ప్రాంతాల వద్ద నీటి ప్రవాహం పై పూతలపట్టు శాసన సభ్యులు ఆరా తీశారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా పంట పొలాల వద్దకి చెరువుల వద్దకి వంక కాలువల వద్దకి భీమా నది పరివాహక ప్రాంతాల వద్దకి వెళ్లకూడదని శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ తెలియపరిచారు. పరివాహక ప్రాంతాలను శాసనసభ్యుల ఆధ్వర్యంలో ముప్పు ప్రాంతములను గమనించి ప్రజలకు ఈ తుఫాను కారణంగా ఎవరూ బయట రావద్దని వంకలు, వాగులు ఉన్నచోట అప్రమత్తంగా ఉండాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో నాగరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి, మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి, మాజీ మండల కన్వీనర్ చంద్రమౌళి, గోపి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## భారీ వర్షాలకు బహుదానదిలో పెరిగిన వరద ఉధృతి

-పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం



**తవణంపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని బహుదానదిలో బుధవారం ఉదయం నుండి వరద ఉధృతి మరి ంతగా పెరగడంతో మండలంలోని పలు గ్రామాలకు వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మండలంలోని పడమటి ప్రాంతాల్లో ఈనెల 11న కురిసిన భారీ వర్షాలకు బహుదానది వరద ఉధృతితో ఉప్పొంగి ప్రవహించడంతో బహుదానదిపై పలు ప్రాంతాల్లో నిర్మించిన కాజ్‌వేలు కొట్టుకుపోయాయి. ఈమేరకు అరగొండ-సరకల్లు రహదారిలో తొడతర, గాజులపల్లె వద్ద, అరగొండ–జొన్నగురుకల రహదారిలోని అరగొండ వద్ద నిర్మించిన కాజ్‌వే, కాణిపాకం సమీపంలోని పుణ్యసముద్రం వద్ద వున్న కాజ్‌వే వరద ఉధృతికి కొట్టుకుపోయింది.దీనితో పాటు బంగారుపాళ్యం రహదారిలో మత్యం వంకపై దిగువమత్యం సమీపంలో వున్న కాజ్‌వే కూడా తెగిపోయింది. దీనితో మండలంలోని సుమారు 30 గ్రామాలకు బస్సులు, భారీ వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద బహుదానది, మత్యం వంకల్లో వరద ఉధృతికి వీటి పరివాహక ప్రాంతాల్లో పలువురు రైతులకు చెందిన పంట పొలాలు కోతకు గురవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు కాజ్‌వేలను తాత్కాలికంగా చిన్న చిన్న మరమ్మత్తులు చేసుకుని ద్విచక్ర వాహనాలలో రాకపోకలు సాగిస్తున్నారు. అయితే బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మంగళవారం రాత్రి మండలంలో కురిసిన భారీ వర్షాలకు బహుదానదిలో వరద ఉధృతి మరింతగా పెరిగింది. దీనితో కాజ్‌వేలు మరింతగా కొట్టుకుపోయాయి. దీనితో ఆయా ప్రాంతాలలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్నకాజ్‌వేలను15 రోజులైనా పునరుద్దరించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు.

## శెట్టిపేట చెరువులో ఘనంగా తెప్పోత్సవం

చౌడేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని పంచాయతీ కేంద్రం శెట్టిపేట సమీపంలోని శెట్టిపేటపెద్దచెరువు తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇటీల కురుస్తున్న వర్షాలకు పెద్ద చెరువు నిండి మొరవపోతోంది. ఈక్రమంలో చెరువు నిండుగా నీరు చేరాయని ఆయకట్టు రైతులు, ప్రజలు తెప్పోత్సవాన్ని జరుపుకొన్నారు. పంటలు పండి గాదెళ్ళు నిండాలని కట్టపై గంగమ్మకు పూజలు చేసారు. సర్పంచు ఓబుల్‌రెడ్డి, శెట్టిపేట పంచాయతీలోని ప్రజలు, పెద్దచెరువు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## ఆరుగురు పేకాటరాయుళ్ళపై కేసు నమోదు

చౌడేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



ఆరుగురు పేకాటరాయుళ్ళపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు...మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతీ పెద్దకొండామర్రి–బోయకొండ ప్రధాన మార్గం పక్కనే వున్న కోళ్ళఫారంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే పిఎస్ఐ మణికంఠేశ్వరరెడ్డి సిబ్బందితో వెళ్ళి దాడి చేసారు. ఈ దాడిలో ఆరుగురు పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకొని వారి నుంచి పేక ముక్కలు, రూ.10,140లనగదునుస్వాధీనపరచుకొనివారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## మిథున్‌రెడ్డి సేవలకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు : కళ్యాణ్‌భరత్

చౌడేపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త



రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సేవలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని వైసిపి విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్‌భరత్ అన్నారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్‌కి ఆంధ్రప్రదేశ్ నుంచి 16మంది ఎంపీల బృందం వెళుతున్న విషయం విధితమే. ఇందులో భాగంగా 16మంది ఎంపీల్లో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి వెళుతున్నారు. ఈక్రమంలో హైదరాబాదులోని విమానాశ్రయంలో కళ్యాణ్‌భరత్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాక్షేత్రంలో తండ్రికి తగ్గ తనయుడుగా సేవలందించిన ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి రాష్ట్రంలోని ఎంపీల బృందంలో వుండటం ఆనందించతగ్గ విషయమన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రవిచంద్రారెడ్డి ఎంపీని కలసి శుభాకాంక్షలు తెలిపినవారిలో వున్నారు.

## వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా చర్యలు

– అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



**చిత్తూరురూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** నగర ప్రజలకు వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం సంతపేట ప్రధాన రహదారి, తోటపాళ్యం తదితర ప్రాంతాల్లో ఎగువున వున్న చెరువుల నుంచి వస్తున్న నీరు సంతపేట ప్రధానరహదారిపైన, వీధుల్లో ప్రవహిస్తుండడంతో నీటిని వివిధ మార్గాల్లో మళ్లించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే కరుమారియమ్మ గుడి వద్ద రోడ్డుపై ఏర్పాటుచేసిన తాత్కాలిక కల్వర్లర్‌ను పరిశీలించి, పలుచోట్ల కాలువలు చిన్నవిగా వుండడం, పూడిపోవడం గమనించి సత్వరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వం నగరంలో అభివృద్ధి పనులు ఏమాత్రం పట్టించుకోలేదని, కాలువలు నిర్మించకపోవడంతో వర్షాలు అధికంగా కురిసిన సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, కూటమి ప్రభుత్వం వర్షపు నీరు నిలవకుండా శాశ్వత చర్యలు చేపడుతామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమీషనర్ నరసింహప్రసాద్, ఎంహెచ్‌వో డా.లోకేష్, ఎంఈ వెంకటరామిరెడ్డి, ఎసిపి నాగేంద్ర, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, నాయకులు ఈశ్వర్, మురుగేష్, మోహన్‌రెడ్డి, అశోక్, రాము, మురళీ, సురేష్, ఉదయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ విలాససభ పూర్వవైభవంకు కృషి

***చిత్తూరురూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త:***



చిత్తూరుపట్టణం, సంతపేటలోని పురాతన శ్రీరామ విలాససభను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ బుధవారం సాయంత్రం సందర్శించారు. సభ నిర్మాణం, నాటి ప్రముఖుల ఫోటోలు తదితర వాటిని తిలకించి, వారసత్వ సంపదకు సాక్ష్యాలుగా నిలిచిన ఇలాంటి పురాతన, జ్ఞాపకాలను పదిలం చేసే దిశగా చర్యలు తీసుకొంటామని, దాతల సహాయంతో శ్రీరామ విలాస సభకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కార్పొరేటర్ అశోక్, తెదేపా నాయకులు ఈశ్వర్, సంతపేట డెవలప్‌మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ప్రారంభం



**సదుం అక్టోబర్ 22 ప్రభాత వార్త** మండలంలోని పలు దేవాలయాల్లో బుధవారం నుంచి కార్తీక మాసం పూజలు ప్రారంభమైనవి. నడిగడ్డ మతుకువారిపల్లె మల్లేశ్వర స్వామి వారి ఆలయంలోనూ సదంలోని శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయంలోనూ, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలోని మరకత లింగేశ్వర స్వామి వారికి ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకలు నిర్వహించారు. అదేవిధంగా జాండపేటలోని శ్రీ అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తిక మాసం ప్రత్యేక పూజలు ప్రారంభమైనాయి. ఇందులో భాగంగా ఉదయం స్వామి వార్లకు వివిధ రకాల తైలాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విశేషంగా అలంకరించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలోని శివుడికి ప్రతిరోజు అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వెంకటరమణ శర్మ సాయినాథ్ శర్మ తెలిపారు.

## ఇ-కెవైసి చేయించని ఫీల్డ్ అసిస్టెంట్లకు నోటీసులు

శాంతిపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త

మండలంలో ఉపాధిహామీ కూలీలవద్ద ఇ –కెవైసి చేయించని ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఎంపిడిఓ పిఆర్ కుమార్ తెలిపారు. కర్లగట్ట, కోనేరుకుప్పం, సి.బండపల్లి, చెంగుబళ్ళ, గుంజార్లపల్లి ఫీల్డ్ అసిస్టెంట్లకు నోటీసులు జారీ చేశామన్నారు. వీరువిధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయడంతో పాటు అలసత్వం వహించారన్నారు. దీంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. 24గంటల్లోపు తగు సంజాయిషీ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి స్కంధషష్టి ఉత్సవాలు



**పుత్తూరు రూరల్, అక్టోబరు 22 (ప్రభాతవార్త):** పుత్తూరు పట్టణంలోని తిరుపతి రోడ్డులో వెలసిన శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 99వ సంవత్సరం స్కంధ షష్టి ఉత్సవాలు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఈ నెల 28వ తేదీ మంగళవారం వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ఎం.సుందరం ఒ ప్రకటనలో తెలిపారు. ఉదయం, సాయంత్రం మూల ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు చేశారు. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ మామిడాకు తోరణాలతో సుందరంగా అలంకరించారు.

## కేవీబీ పురం మండలంలో రాకపోకలకు అంతరాయం

కేవీబీ పురం, అక్టోబరు 22 ప్రభాతవార్త



కేవీబీ పురం మండలంలో బుధవారం బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తిమ్మ సముద్రం, కోవనూరు వంకల వద్ద నీటి ప్రవాహం ఉధృతం కావడంతో ఆర్టీసీ బస్సులు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సంఘటన తెలుసుకున్న ఎస్ఐ జి.నరేష్, హెడ్ కానిస్టేబుల్ విశ్వనాథంలు వంకల వద్దకు చేరుకుని ఎవరు కూడా వాహనాలు రాకపోకలు జరగకూడదని తెలిపారు. అలాగే రెవెన్యూ సిబ్బంది మండలంలో తుఫాను ప్రభావంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆ గ్రామ వీఆర్వోలు, తహసీల్దార్ రోశయ్య అలర్ట్ చేశారు.తుఫాను ప్రభావంతో ఎక్కడైనా ఎలాంటి సంఘటనలు జరిగినా రెవెన్యూ కార్యాలయానికి తెలియజేస్తే వెంటనే సహాయం అందిస్తామని తహసీల్దార్ తెలిపారు. డీటీ, ఆర్వోలు కరుణాకర్, సిబ్బంది వాగులు, వంకలు పరిశీలించారు.

## మండలంలో 104 క్యాంపు

**కేవీబీ పురం, అక్టోబరు 22 ప్రభాతవార్త:** మండలంలోని కలత్తూరు గ్రామంలో బుధవారం 104 క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా 104 ఆరోగ్య వైద్యశాఖ అధికారులు ప్రజలు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తాగునీళ్ల చల్లార్చినవి తసుకోవాలని, పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకఉండా చూడాలని తెలిపారు. దోమల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పేషెంట్లకు కావలసిన వైద్య సదుపాయాల అందించి మందులు పంపిణీ చేశారు. సుమారు 60 మంది పేషెంట్లు దీర్ఘకాలిక వ్యాధులు, తదితర 104 సేవలు పొందే వారందరూ పాల్గొన్నారు. ఈ క్యాంపులో ఏఎన్ఎం సావిత్రి, ఎంహెచ్పీ నిర్మల, ఆశ వర్కర్లు సరళ, శోభారాణి, 104 డీఈవో రుద్ర, హరి పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండండి

పాకాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త



పాకాల మండలం మండల అభివృద్ధి కార్యాలయం నందు ఎంపీపీ లోకనాథం అధ్యక్షతన బుధవారం పాకాల మండలం జనరల్ బాడీ మీటింగ్ సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ రావు, ఎమ్మార్వో సంతోష్ సాయి మరియు డిసిసి బ్యాంక్ కృష్ణమునేని సావిత్రి ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకి అధికారులు అప్రమత్తంగా ఉండాలని పాకాల మండల అధికారులు సూచించారు. ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ గురించి క్షుణ్ణంగా అధికారులు సమస్యలను గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. చాలామంది మండల స్థాయి అధికారులు జనరల్ బాడీ మీటింగ్ సమావేశానికి రాకుండా తన ఆఫీసులో పనిచేస్తున్న కింద స్థాయి సిబ్బందిని పంపించడం జరిగింది. మండల స్థాయి అధికారులు మీటింగ్కు హాజరైతే తన శాఖకు సంబంధించిన వివరణ ఇచ్చే వారని, కానీ జనరల్ బాడీ మీటింగ్కు హాజరైన వారు తమ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారం చెప్పలేకపోతున్నారని ప్రజాప్రతినిధులు వాపోయినారు. రెవిన్యూ, ఉపాధి హామీ పథకం, వెటర్నరీ కొన్ని శాఖలకు సంబంధించిన తమ అభివృద్ధి కార్యక్రమాలను సమస్యలను జి ఎస్ టి 2.0 కు సమ్మందించి ప్రజలకు కలిగే లాభాలను గురించి ఎం పీ డి ఓ ప్రసాద్ రావు వెల్లడించడం జరిగింది. అనంతరం పాకాల డిసిసి బ్యాంక్ కృష్ణమునేని సావిత్రి ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ మండల పరిధిలో రైతులు డిసిసి బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఆచార్యునికి శ్రద్ధాంజలి

తిరుపతి విద్య, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



ఎస్వీయు ఆర్థిక శాస్త్ర విభాగ విశ్రాంతచార్యులు ఆచార్య బొల్లినేని రాఘవులు నాయుడు మంగళవారం కన్నుమూసారు.ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తిది శ్వాస విడిచారు. పూతలపట్టు మండలం గాండ్ల పల్లెకి చెందిన ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పరిశోధనా సమయంలో సహచరులుగా ఉన్నారు.వర్సిటీ ఆర్థిక శాఖ విభాగంలో దాదాపు 40 సంవత్సరాలు విద్యా, పరిశోధనలలో కృషి చేసిఉన్నారు. ప్రస్తుతం ఆయన భౌతిక కాయాన్ని సందర్శనార్థం తిరుపతి విద్యానగర్ వద్ద ప్లాట్ నెంబర్ 13,శ్రీ సత్య సాయి నగర్ కాలనీ లోని స్వగృహంలో గురువారం ఉదయం వరకు ఉంచనున్నారు.తదనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయానికి ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ అధ్యక్షుడు అనిమిని రవి నాయుడు,ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ, రంజిత్ కుమార్ నాయుడు తదితర ప్రముఖులు నివాళులు అర్పించారు.

## వర్షంతో పంట పొలాలు జలమయం

మొరవ పారుతున్న చెరువులు

న చెరువులను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



**విజయపురం, అక్టోబరు 22 ప్రభాతవార్త:** మండలంలో రెండు రోజుల పాటు కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీటమునిగింది. మండలంలోని చెరువులు నిండి మొరవ పారుతున్నాయి. మండలంలోని కోసలనగరం, మహారాజపురం, ఇళ్ళత్తూరు, శ్రీహరిపురంలో ఇరిగేషన్ డీఈ వరప్రసాద్రెడ్డి, ఏఈ ప్రశాంత్ చెరువు కట్టలను, తూములను బుధవారం పరిశీలించారు. మండలంలోని జంబాడలో తహసీల్దార్ కిరణ్ లో తట్టు ప్రాంతాలను పరిశీలించారు.కోసలనగరం సింగిల్విండో అధ్యక్షుడు బాబు యాదవ్, చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు, టీడీపీ నాయకుడు లోకేష్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో పోటీకి అనుగుణంగా యస్వీయూ ఇంజనీరింగ్ సిలబస్

**తిరుపతి విద్య, అక్టోబర్ 22 (ప్రభాత వార్త):**



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ఛాన్సలర్ ఆచార్య తాతా నరసింగరావు బుదవారం ఛాంబర్ లో యస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విభాగాధిపతులతో విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్, వైస్ప్రిన్సిపాల్,డీన్, ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ అన్ని విభాగాధిపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి కళాశాల మొత్తం విద్యా పురోగతిని సమీక్షించారు.పాఠ్యాంశాల రూపకల్పన,తరగతుల నిర్వహణ ,టైమ్టేబుల్, ప్లేస్మెంట్ వంటి కార్యకలాపాలపై దృష్టి సారించారు.అత్యాధునిక సాంకేతిక పరివర్తన జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఇంజనీరింగ్ విద్య ప్రపంచ వ్యాప్తంగా డైనమిక్ గా మారిందని, దాన్ని మనం అందుకోవాలని,నూతన యుగంలో అధిక డిమాండ్ ఉన్న సాంకేతికతలను చేర్చడానికి ప్రస్తుత సిలబస్ను పూర్తిగా సవరించాలని ఆయన పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్,క్లౌడ్ టెక్నాలజీ,హైడ్రోజన్ మొబిలిటీ,సెమీకండక్టర్ డిజైన్,పునరుత్పాదక ఇంధన వ్యవస్థలు వంటి వాటిపై కోర్సులను ప్రవేశపెట్టాలని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. విద్యార్థులు తమ తరగతి గది జ్ఞానాన్ని వాస్తవ ప్రపంచ సమస్యలకు అన్వయించుకునేలా ప్రోత్స హించాలని,ఇలాంటిఅభ్యాసంపైదృష్టిపెట్టాలని ఆయన అధ్యాపకులకు సూచించారు .అధ్యాపకులను సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం,సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిశోధన బోర్డు అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ వంటి వివిధ జాతీయ నిధుల సంస్థలకు ప్రాజెక్ట్ ప్రతిపాదనలను సమర్పిం చాలని కోరారు. ప్రతి అధ్యాపకుడు కనీసం ఒక ప్రాజెక్ట్ ప్రతిపాదనను సమర్పించడానికి చొరవ తీసుకోవా లన్నారు. జాతీయ విద్యా విధానం అనుగుణంగా ఉండేలా చూసుకోవడం ద్వారా విభాగాలు తమ సిలబస్,ల్యాబ్ ,మౌలికసదుపాయాలు,బోధనా పద్ధతులను కాలానుగుణంగా సమీక్షించాలని కూడా ఆయన ఆదేశించారు.

## దుబాయ్ విమానాశ్రయంలో సిఎంకు స్వాగతం చెప్పిన రెడ్ క్రాస్

శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త



దుబాయ్ ఎయిర్పోర్టులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు రెడ్క్రాస్ సంస్థ వైస్ చైర్మెన్ గుడ్లూరు మయూర్ బుధవారం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మయూర్ 40వ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. నవంబర్ 14,15వ తేదుల్లో విశాఖలో జరిగే ఇండస్ట్రియల్ ప్రమోషన్ మీట్ కోసం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించుటకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మూడు రోజుల పర్యటనకు దుబాయ్ వెళ్ళారు. ఆయనకు గుడ్లూరు మయూర్,శ్రీకాళహస్తికి చేందిన చైతన్యనాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ చైర్మెన్ చైర్మెన్ బుచ్చి రామ్ ప్రసాద్ ఎన్ఆర్ఐ వింగ్తో కలసి స్వాగతం పలికారు.

## కొత్త చెరువు గండి పూడ్చివేత



**వడమాలపేట, అక్టోబర్ 22 (ప్రభాతవార్త):** వడమాలపేట మండలం ఎల్ఎం కండ్రిగ కొత్త చెరువు గండిని అధికారులు పూడ్చివేశారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాలతో తహసీల్దార్ జరీనా, పంచాయతీరాజ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మంగళవారం రాత్రి 10 గంటలకు పూర్తి చేశారు. పెద్ద పెద్ద గుండు రాళ్లు వేసి అనంతరం బంక మట్టి, గ్రావలు పోసి గండిని పూడ్చి వేశారు. ఎస్టీ కాలనీ వాసులు రాకపోకలకు ఇబ్బంది లేకుండా జేసీబీతో చదును చేసి తొక్కించారు. ఎక్కడ లీకేజీ లేదని అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కావడంతో రైతులు ఎమ్మెల్యేకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశం సుభిక్షంగా ఉందంటే అమిత్ షా యే కారణం

పి సి రాయల్



**తిరుపతి విద్య, అక్టోబర్ 22 (ప్రభాత వార్త):** భారతదేశం భద్రత, ఐక్యత,సుస్థిరతకు ప్రధాన శక్తిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పనిచేస్తున్నారని కస్తూర్బా గాంధీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయల్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూర్బా కేంద్ర ట్రస్ట్ కార్యాలయం నందు అమిత్ షా 61వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్ కట్ చేసి పరువులకి పంచిపెట్టారు. అనంతరం సుమారు 1000 మందికి పైగా పేద ప్రజలకు అన్నదానం వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల రక్షణ కోసం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, అంతర్గత శాంతి సాధనలో అమిత్ షా కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన అభినందించారు.భారతదేశానికి అమిత్ షా కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు,దేశానికి కవచంలా ఉన్న నాయకుడు. ఆయన దూరదృష్టి, కఠిన నిర్ణయాలు దేశ సుభిక్షతకు మార్గం చూపుతున్నాయి అని అన్నారు.దేశంలో శాంతి, సుస్థిరత నెలకొల్పడంలో అమిత్ షా కృషి చిరస్మరణీయమని,భవిష్యత్తు తరాలు ఆయనను ఆదర్శంగా తీసుకుంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బీజేపీ అజయ్ కుమార్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరమైతేనే మంచి భవితవ్యం: సిఐ

**తిరుపతి విద్య, అక్టోబర్ 22 (ప్రభాత వార్త):**




తిరుపతి మహిళా పోలీసు శక్తి టీం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.తిరుపతి మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తమీమ్ అహ్మద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,విద్యార్థులు సమాజంలో నేటి పరిస్థితుల గురించి, చుట్టూ జరిగే పరిణామాల గురించి అవగాహన కలిగివుండాలని,నైతిక విలువలు పెంపొందించుకోవాల్సిన బాధ్యత,ఇతరులతో మెలగ వలసిన తీరును, ప్రతి వ్యక్తి జీవితంలో ఏర్పరచుకోవాల్సిన లక్ష్యాలు,సైబర్ క్రైమ్, లోన్ యాప్స్,బెట్టింగ్ యాప్స్,అపరిచిత వాట్సాప్ వీడియో కాల్స్, అన్నోన్ లింక్స్ ని క్లిక్ చేయడం,ఫైనాన్షియల్ ఫ్రాడ్,చైల్డ్ పోర్నోగ్రఫీ, చూడడం,ఇతరులకు షేర్ చేయడం నేరమని, ర్యాగింగ్,ఈవ్ టీసింగ్, వెంట పడడం చేసినట్లయితే అందుగల శిక్షల గురించి, మత్తు పదార్థాలు సేవించినట్లయితే అందుకు గల శిక్షలు, ఆరోగ్య సమస్యల పర్యవసనాలు,ట్రాఫిక్ నియమాలు,డిజిటల్ అరెస్ట్,పోక్సో చట్టం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రోహిణి, ఏఎస్ఐ, సుశీల, పార్వతి,మహిళా హెడ్ కానిస్టేబుల్స్,పూర్ణిమ, ఆశ,స్వప్న పోలీసు కానిస్టేబుల్స్,అధ్యాపకులు,పి.ప్రియవర్ధన బాబు, కె.కృష్ణ కిషోర్,డా. సి.ఎల్.చెన్నా రెడ్డి,డా. పి. ప్రసాద్,ఎమ్.యశోధ తదితరులు పాల్గొన్నారు.

## క్వారీలో పని చేస్తున్న కార్మికులకు భద్రత కల్పించాలి

**పుత్తూరు రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త:**

క్వారీలో పని చేస్తున్న కార్మికులకు భద్రత కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలంలో ఏఎస్వోకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుత్తూరు మండల పరిధిలోని క్వారీలు, గ్రానైట్ క్వారీలలో పని చేస్తున్న కార్మికులకు భద్రత కల్పించాలని, కనీస వసతులు సహకారం కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వలస కార్మికులకు గుర్తింపు కార్డులు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. క్వారీల యాజమాన్యం ఆదాయం తప్ప కార్మికులకు భద్రత కల్పించడం లేదని ఆవేదన చెందారు. తహసీల్దార్ మండలంలో అక్రమంగా నడుపుతున్న క్వారీలను గుర్తించి సంబంధిత అధికారులకు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడవద్దు

**పుత్తూరు రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త:**



నవంబరు 3న జరిగే మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ కోరారు. బుధవారం పుత్తూరు మున్సిపల్ కార్యాలయం వద్ద నవంబరు 3న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కావస్తున్నా ఇప్పటికి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం పరితపించే మున్సిపల్ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడ వద్దని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఆ నాడు సమ్మె ఫలితంగా కొన్ని డిమాండ్లు నెరవేస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారని, అదే విధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి నేటికి ఆ సమస్యలపై పరిష్కారం చూపడం లేదని ఆయన అన్నారు.మున్సిపల్ వర్కర్స్ యూనియన్అధ్యక్షుడువిజయకుమార్,నాయకులు యాకోబ్, అంకయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలి..!

తహశీల్దార్ శివరామసుబ్బయ్య

**చంద్రగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



ఉపరితల ఆవర్తనంతో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నట్లు తహశీల్దార్ శివరామసుబ్బయ్య తెలిపారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు పొంగుతున్న వాగులు, వంకలతో పాటు స్వర్ణముఖీనది ప్రవాహాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ప్రస్తుతం నిలకడగా కురుస్తున్న వర్షాలకు పూరిపాకలు, మట్టితో నిర్మించుకున్న నివాసాలలో నివశిస్తున్న నిరుపేదలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మీ సమీపంలోని సచివాలయ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళితే తాత్కాలిక పునరావాస ఏర్పాట్లను పరిశీలిస్తామన్నారు. అత్యవసర పరిస్థితులను పర్యవేక్షించేందుకు అధికారులను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. పంచాయతీలలో సర్పంచ్లు, ఎంపిటిసిలు, అధికారులు, టిడిపి నాయకులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించడంలో సహకరించాలని కోరారు. అత్యవసర పరిస్థితులలో మినహా ఇంటి నుండి బయటకురావద్దని సూచించారు.

## పొంగిపొర్లుతున్న పెద్దేటివాగు

బీరకనుమ, శ్మశానం వద్దవున్న నారవలకు గండి

**రామచంద్రాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** ఉపరితల ఆవర్తనంతో కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దేటివాగు పొంగిపొర్లుతున్నది. పెద్దేటివాగుకు అనుబంధ వాగులైన బీరకనమ, శ్మశానం వద్ద నున్న నారవలకు గండిపడి పొలాలపై వరదనీరు ప్రవహిస్తున్నది. ఎంఎల్ఏ పులివర్తి నాని ఆదేశాల మేరకు తహశీల్దార్ మధుసూదన్రావు, టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి జెడి జగన్, విజయ్కుమార్ రెడ్డితో కలసి గోకులాపురం చెరువు మొరవను, కూనేపల్లి వంతెనను, నెత్తకుప్పం వద్ద పెద్దేటివాగును, నక్కలేటి వాగును పరిశీలించారు. వర్షాలకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అత్యవసర పరిస్థితులలో మినహా ఇంటి నుండి బయటకురావద్దని హెచ్చరించారు. వర్షాలకు పంటపొలాలు నష్టపోయిన రైతులు సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు.

## రాయల చెరువు సురక్షితం

తహశీల్దార్ మధుసూదన్ రావు

**రామచంద్రాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



ఉపరితల ఆవర్తనంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాయల చెరువుకు వరదనీరు చేతున్నదని అయినప్పటికీ రాయల చెరువు సురక్షితమని తహశీల్దార్ మధుసూదన్రావు అన్నారు. బుధవారం ఎంపిడిఓ శ్రీనివాసులు, ఎస్ఐ భక్తవత్సలం, ఇరిగేషన్ ఏఈ ఎతిరాజులతో కలసి రాయల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల చెరువు ప్రస్తుత నీటిమట్టం 30 శాతం వున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వస్తున్న వరదనీటితో చెరువుకు ఎటువంటి ప్రమాదం లేదన్నారు. ఎక్కడైనా వాగులు, చెరువులకు ప్రమాదం ఏర్పడితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఎంఎల్ఏ సహకారంతో నష్టనివారణ చర్యలు చేపడతామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ (9491077030) నంబర్కు కాల్ చేయాలన్నారు.

## పొంగి పొర్లుతున్న వరవ కాలువలు

- కల్లూరుకు రాకపోకలు బంద్



**వడమాలపేట, అక్టోబరు 22 ప్రభాతవార్త:** అల్పపీడనం ప్రభావంతో మండలంలో ఎడ తెరిపి లేకుండా వర్షం పడుతుంది. దీంతో పౌర జీవనం స్తంభించింది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కల్లూరు వద్ద నక్కల వాగు వరవకాలువ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు స్తంభించాయి. అధికారులు అప్రమత్తమై రోడ్డుకిరువైపులా ముళ్ళ కంపలు వేశారు. అలాగే వడమాలపేట నుంచి పాదిరేడుకు వెళ్లే రోడ్డులో కాజ్వే పొంగి పొర్లుతోంది. వర్షపునీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో బుధవారం ఉదయం కొంత సమయం రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. దీంతో పాదిరేడు, లక్ష్మమ్మకండ్రిగ, టీసీ అగ్రహారం గ్రామాలకు వెళ్లే ప్రజలు అవస్థలు పడ్డారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని చెరువులన్నీ నిండిపోయాయి. గూళూరు చెరువు వరద చెరువు నీరు శ్రీ బొమ్మరాజపురం హరిజనవాడలోని ఇళ్ళలోకి వస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వర్షాల పట్ల ఎప్పటికప్పుడు ఎంఎల్ఏ సమీక్ష

శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎడతెరిపి లేని వర్షాలతో అతలాకుతలం అవుతున్న పరిస్థితిని శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నారు. ఒకే రోజు శ్రీకాళహస్తిలో 180 మి.మీల వర్షపాతంతో గ్రామాల్లో పరిస్థితి దయనీయంగా మారింది.దాంతో శాసనసభ్యుడు సుదీర్రెడ్డి చరవాణిలోనూ,టెలికాన్ఫరెన్సుల్లోను అధికారులతో సమీక్షిస్తున్నారు. విపత్తులను ఎదుర్కొనటానికి అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు రక్షణ కల్పించుటకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పునరావస కేంద్రాలను గుర్తించాలన్నారు. ఒక వేళ వర్షం అధికమైతే జనాలను అకనకడకు చేర్చాలన్నారు. ప్రభుత్వ భవనాలు సరిపోకపోతే ప్రైవేటు భవనాలను తీసుకోవాలని సూచించారు.అలాగే ఎక్కడైతే రోజు వారి కూలీలతో కుటుంబాలను నిర్వహిస్తున్నారో ఆహారాన్ని అందించాలని సూచించారు.నాగులు,వంకలు నదులతో ఇబ్బందది ఏర్పడితే మార్గాలను మళ్ళించి రవాణాను సరిదిద్దాలని ఆదేశించారు.

## జంగాల పల్లి చెరువుకు గండి: సున్నపు కాల్వతో తిప్పలు

శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 22 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి,ఏర్పేడు మండలాలల్లో బారీ వర్షాలతో పరిస్థితి అతలాకుతలంగా మారింది. గ్రామాలకు రాకపోకలు స్థంబించాయి. జనజీవనం స్థంభించింది.శ్రీకాళహస్తి ఏర్పేడు మండలాల్లో ప్రవహించే స్వర్ణముఖి నదికి వరద రావటంతో రెండు మండలాల మధ్య సంబంధాలు తెగిపోయాయి. మోదుగుల పాళెం వద్ద స్వర్ణముఖి నది రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బుధవారం ఉదయమే తహశీల్దార్ వారి సిబ్బందితో పర్యవేక్షించారు.ఇక శ్రీకాళహస్తి మండలంలోని ముళ్ళ పూడి గిరిజనకాలనీకి వెళ్ళె దారి కి వాగు అడ్డుకుంది.ఈ సమస్య సుమారు 25స ంవత్సరాలుగా ఉంది. కానీ పరిష్కారం దొరకటం లేదు. ఇక దొమ్మరపాళెం వద్ద సున్నపు కాలువ అడ్డుకోవటంతో సుమారు 70 గ్రామాలకు రాకపోకలు స్థంభించాయి.శ్రీకాళహస్తి మండలంలోని ఉడమపాడు కాలువతో ముచ్చివోలు వెంకటగిరి మార్గాల్లో రాకపోకలు స్థంభించాయి. ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేట గుడిమల్లం మధ్య రవాణా స్థంభించింది. దాంతో రాకపోకలు స్థంబించాయి. కాట్రకాయల గుంట వద్ద రాక్మెన్ ఫ్యాక్టరీ వద్ద కాలువ అడ్డగించింది. శ్రీకాళహస్తి మండలంలోని గొల్లపల్లి అడువుల్లోంచి వర్షపు నీరు దిగువకు రావటంతో చెరువులు,కుంటలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

## స్వర్ణముఖికి వరద:రైతులకు ఆనందం



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త** జీవనది స్వర్ణముఖి నదికి చాలా సంవత్సరాల తరువాత అక్టోబర్ మాసంలో వరద వచ్చింది. దాంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి,ఏర్పేడు మండలాల్లో నదీ పరివాహక ప్రాంతంలో వ్యవసాయానికి ఈ సారి ఢోకాలేదని రైతులు సంతోషంగా ఉన్నారు. రెండురోజులుగా నదిలో ప్రవాహం రావటంతో భూగర్భ జలాలు పెరుగుతున్నాయి.నదికి నీరు రావటంతో సుమారు 100 గ్రామాలకు చెందిన అన్నదాతలు బుధవారం పొలం పనుల్లో నిమగ్నమయ్యారు, శ్రీకాళహస్తిలో కొందరు మహిళలు కార్తీక మాసం మొదటి రోజు నదిలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్నారు. స్వర్ణముఖి జీవనదికి జల కళ వచ్చిందని సంబర పడుతున్నారు.

## జంగాల పల్లి చెరువుకు గండి

శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 22 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలోని జంగాల పల్లి చెరువుకు గండి పడింది. ఈ ఏడాది వర్షాలకు మొదటి చెరువుకు గండి పడింది.మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువుల్లోకి నీరుచేరుతుంది.ఈ చెరువు కింద సుమారు 200 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ చెరువుకు ఇటీవల రివిట్మెంట్ పనులు చేసారు. అయితే పనులు నాసిరకమో లేక నీరు అధికంగా చేరిందో కానీ రివిట్మెంట్ చేసిన చోట కట్ట తెగింది. దాంతో నీరు వృధాగా పోతుంటే రైతుల ఆవేదన అంతా ఇంత కాదు.ఇరిగేషన్ అధికారులు స్పందించి వవెంటనే నీటిని కాపాడాలని కోరుతున్నారు.

## ఈదుల గుంటలో జన జీవనం అస్తవ్యస్తం

తొట్టంబేడు,అక్టోబర్ 22 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలం ఈదుల గుంటలో తుఫానుబాధితులను బుధవారం విఆర్ఓ దినేష్ పర్యటించి జన జీవనంను విచారించారు.బుధవారం రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో కూలిలు పనుల్లేకుండా కుములుతున్నారు.ఈదుల గుంట లో ఎటు చేసినా నీళ్ళు కనబడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ళలోకి నీరు చేరుతుంది. ఇక్కడ ఉన్న జనం రోజు వారి కూలీలు చేసుకుంటూ కుటుంబబాలను పోషించుకుంటున్నారు.అయితే మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పనులు లేక ఇబ్బంది పడుతున్నారు.రెక్కాడితే కానీ డొక్కాడని వారి పరిస్థితి దయనీయంగామారింది. ఇక ఇక్కడ వీధి దీపాలు వెలగటం లేదు.ఇక్కడ చక్కగా సిమెంటురోడ్లు నిర్మించారు.కానీ మురుగునీటి కాలువల్లేక వర్షం నీటితో పాటు మురుగునీరు రోడ్లమీద వచ్చి రోగాల బారిన పడుతున్నారు. ఈ మేరకు విఆర్ఓ దినేష్తో పాటు మండల సిపిఐ నాయకులు మించల శివకుమార్, మాసారపు నరసింహారావు, పరశురామయ్య, సుబ్బమ్మ, ధనలక్ష్మి, కుసుమ, శివమ్మ,బాలాజి, వసుంధర, అమరావతి తదితరులు పాల్గొన్నారు.కాలనీ వాసులకు రెవెన్యూ అధికారులు సహాయం అందించారు.

**IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) OF CHITTOOR**
**I.P.No. 30 of 2025**

**Between:**
**P.Thulasiram,**S/o P.Bhupathi,residing D.No.2-100/2, Dasarapalle Village,Keenatampalle Post, Yadamari Mandal,Chittoor District-517422 ...**Petitioner**
**And:**
**Hemanth & 23 Others** ...**Respondents**

**NOTICE TO RESPONDENTS 1 TO 24 AND GENERAL NOTICE TO PUBLIC**

**1.Hemanth**, S/o. Sreeramulu, Residing at near Reliance mark,Chamanthipuram, Balaji Nagar, Greamspel, Chittoor town and Mandal -517 002 (AP)
**2.Durga,** W/o. L.Suresh, Residing at near Reliance mark, Chamanthipuram, Balaji Nagar, Greamspet, Chittoor town and Mandal -517 002 (AP)
**3.Vamsi,**S/o.O.Vutharakumar,Residing at K.Kothuru Village, Kasiralla Post,Yadamari Mandal, Chittoor District- 517422
**4.G.Jayakumar,** S/o. G.Seethapathi, Residing at Diguva Modalapalle Village, K.G.Sathram, Thavanampalle Mandal, Chittoor District- 517 416
**5.D.Nagaraju Boyadu**, S/o. Doraswamy Boyadu, Kadapagunta village, G.D. Nellore mandal, Chittoor District -517 421, presently residing at Anupalli Village, near Highway, Reddigunta Post, Gudipala Mandal, Chittoor District presently residing at near high Varadarajupalle Village, Anupalli Road, Y.S.R Road, near Prasanth Nagar, Chittoor
**6.Sai Surya,**S/o. Suryanarayana,residing at near Karur Vysya bank,Doraswamy Iyengar Road,Old life line hospital opp street,Chittoor town and Mandal,Chittoor District - 517001.
**7.Priya,** W/o.Seshadri,
**8.Praveen**, S/o. S.Bosh,
**9.Lakshminarayana Prasad,** S/o. Sambaiah, residing at Perumalapalli Village yadamari Post and Mandal, Chittoor District- 517 422
**10.Mahesh,** S/o Nageswar Reddy, residing at Marrigunta Village, Thumminda Post, Yadamari Mandal Chittoor Dist 517 422
**11.Rama Devi,**W/o.Devarajulu,
**12.Ganapathi,** S/o.Kuppaiah,
**13.Balakrishna,** S/o Govindaswamy,
**14.Jyotheeswar**,S/o.Ganapathi,residing at Mangadanapalli Village, Krishnampalle Post, Yadamari Mandal, Chittoor District- 517 422
**15.Vinayakam,** S/o. Varadarajulu,
**16.Sujatha** W/o.G.Mani, residing at Chilagundlapalle Village, Yadamari Mandal, Chittoor District- 517 42
**17.Karthik,**S/o Chinnaiah,residing at Kolanampalle HW, Bodaguttapalli post,Yadamari Mandal,Chittoor Dist- 517422
**18.Durgeswari** W/o. Ganesh, residing at Vinayaka Temple opposite street, Yadamari villager, post and Mandal, Chittoor District- 517 422
**19.Ajith,** S/o not known,
**No.15 & 19** of above are residing at Keenatampalli H.W., Kodigutta HW., Keenatampalle post, Yadamari Mandal, Chittoor District- 517 422
**20.Chennaiah,** S/o. Bandi Rajendra,residing at Arumakulapalle Village, Keenatampalli post, Yadamari Mandal, Chittoor District- 517 422
**21. Mahendra**, S/o.M.Murugaiah, residing at residing at D.No. 25-289, Reddigunta village and post, Greamspet, Chittoor Mandal and District, presently residing at Amul Dairy Plant Dairy opp. building, Valliappa Nagar, Gremspet, Chittoor mandal and District - 517 002
**22. Akbar Ali,**S/o. Alla Bash, Muslim, aged about 45 years, residing at Muslimwada, Chinnireddipalle Village, Yadamari Mandal, Chittoor District - 517 422
**23. Sreevalli,** W/o. Sarath Babu,
**24. Vamsi,** S/o. Bhanumoorthy
**No.7,8,11,12,13,23 & 24** of above are residing at Dasarapalle,Keenatampalli post,Yadamari Mandal, Chittoor District 517 422

**Sirs,** Please take notice that the petitioner has filed above IP against you to declare him as an Insolvent. The said IP is posted to **30.10.2025** for your appearance. Hence, the general public and Nos.1 to 24 of you Please be present on the said date before the said court on **30.10.2025 at 10.30 a.m.**, either in person or an Advocate and file your objections if any, failing which the matter will be decided in your absence as ex-party.

(BY ORDER OF THE HON'BLE COURT)

**K.THULASI RAM,**Advocate for Petitioner,Chittoor

# ప్రభుత్వాసుపత్రిలో ఎక్స్‌రే ప్లాంట్ ప్రారంభం





సూళ్లూరుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త: ప్రభుత్వాసుపత్రిలో కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న ఎక్స్‌రే ప్లాంట్‌ను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చొరవతో బుధవారం ప్రారంభించారు. పేద ప్రజలకు ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నట్లు ఎమ్మెల్యే విజయశ్రీ తెలిపారు. అనంతరం యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు. అలాగే స్థానిక సత్యసాయి కళ్యాణ మండపంలో జాబ్‌మేళా చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోలూరు పెద్దగిరిజనకాలనీ మహిళలకు ఎఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక పివిఆర్‌ఆర్ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, పెంచలకోన ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ తానంకి నానాజీలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన కుమార్తె విజయశ్రీకి ఎమ్మెల్యే సీటు రావడంలో ప్రత్యేకంగా కృషి చేసిన పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ అందరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పచ్చా మాధవనాయుడు, చిట్టేటి పెరుమాళ్లు, మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య, బొమ్మన పళణి, బొమ్మన శ్రీధర్, గోపీ రాయల్, కె.శ్రీధర్, ఆలీ, చెంగమ్మ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహశీల్దార్



కోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త : బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇప్పటికే మూడురోజులుగా కోట మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. బుధవారం కోట మండలం గోవిందుపల్లిపాలెం గ్రామాన్ని తహశీల్దార్ కె.జయజయరావు పరిశీలించారు. అక్కడ మత్స్యకారులతో మాట్లాడి ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు, సచివాలయ సిబ్బందిని ఆయన అప్రమత్తం చేశారు. అవసరాన్ని బట్టి అందుబాటులో ఉన్న పునరావాస కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సామాజిక భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటి సురక్షిత కేంద్రాలకు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



కోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త: మండలంలోని విద్యానగర్‌లో విశ్రాంత అధ్యాపకులు కుంచం సుధాకర్ మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తిన్నెల పూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎద్దల గోపాల్‌రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించారు. కోటలో కోటారెడ్డి సతీమణి ఇటీవల మృతిచెందారు. కోటారెడ్డిని ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు పలగాటి భాస్కర్‌రెడ్డి, టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, కొత్తపాలెం జలసంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్‌రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, పలగాటి జితేంద్రరెడ్డి, పోలయ్యలు ఉన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన తహశీల్దార్

వాకాడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త: మండలంలోని బాలిరెడ్డి పాలెం, జెమిని కొత్తపాలెం, తిరుమూరు గ్రామాలలో ఉన్న సచివాలయాలను తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ తనిఖీ చేశారు. ఆయా సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా భారీ వర్షాలు ఉన్నందున సచివాలయాల సిబ్బంది అధికారులకు, ప్రజలకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా సిబ్బందిని అప్రమత్తం



వాకాడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త: మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం సాయి ప్రసాద్ జమీన్ కొత్త పాళెం సచివాలయాన్ని బుధవారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అధిక వర్షాలు, తుఫాను దృష్ట్యా ఎంపీడీవో సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. అందుబాటులో ఉండాలని ప్రజలకిఏమైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు వెంటనే సహాయ సహకారాలు అందించవలసిందిగా అతి భారీ వర్షాల దృష్ట్యా వరదలు కారణంగా ఇల్లు లేని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎటువంటి పరిస్థితుల్లో కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు మండల తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి చిన్నయ్య, వీఆర్వో శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



పెళ్లకూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త : సూళ్లురుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ జన్మదినంను బుధవారం నాడు నియోజకవర్గ మొత్తం ఎంతో ఘనంగా జరుపుకోగా పెళ్లకూరు మండలంలో తెదేపా మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ల పెళ్లకూరులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చికిత్స పొందు తున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆనకట్ట ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు మరియు నాయకులు మదన్మోహన్ నాయుడు, బైనా సుబ్రహ్మణ్యంరెడ, శాఖమూరి కృష్ణమ నాయుడు పాల్గొన్నారు.

## తుఫానుకు...ముందు జాగ్రత్త చర్యలు : ఎమ్మెల్యే



వెంకటగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త : తుఫాను వల్ల ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు చేత అన్ని సహాయ చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణ శివాలయం వద్ద ప్రవహిస్తున్న కైవల్యా నదిని ఎమ్మెల్యే అధికారులు పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయం, మున్సిపల్ ఆఫీసుల్లో సిబ్బందిని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్‌లు కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. గొడ్డేరు, కైవల్యనది పరివాహ ప్రాంతాల పక్కన ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సవారిగుంట ప్రాంత వాసులను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకున్నారు. తుఫానుకు అనే సహాయక చర్యలు చేపట్టామని చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, సిఐ ఏవి రమణ, ఏఎంసి చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు సత్య నారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రజలు వంకల వద్దకు వెళ్ళరాదు : సిఐ



వెంకటగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త: తుఫాను కారణంగా ప్రజలు నదులు వాగులు వంకలు వద్దకు వెళ్ళరాదని సిఐ ఏవి రమణ తెలిపారు. భారీ వర్షం కారణంగా వెంకటగిరి భారీ వర్షం కారణంగా వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గుడ్డేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున చుట్టుపక్కల గ్రామాల వారు దాటరాదని సూచించారు. కైవల్యా నది ఉధృతి వల్ల బాలాయపల్లి మండలం నిండలి, దక్కిలి మండలం శ్రీపురం, వెంకటగిరి మండలంలోని పాలెం కోట, చింతగుంట, కుర్జాగుంట తదితర గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## కాజువేపై పొంగి ప్రవహించిన కైవల్యా నది



బాలాయపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త: మండలంలోని నిండలి గ్రామం వద్ద ఉన్న కాజువేపై కైవల్యా నది పొంగి ప్రవహించడంతో ఐదు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. గత రెండు రోజుల నుండి భారీగా వర్షాలు పడటంతో కైవల్యా నది, నేరేడు కాలువ పొంగి ప్రవహిస్తున్నాయి. కైవల్యా నది వరద ఉధృతి వల్ల రోడ్డుపై నీరు ప్రవహించడంతో నిండలి, దగ్గోలు, వాక్యం గ్రామాల వారు గూడూరు వెంకటగిరికి వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. నిండలి గ్రామం వద్ద కాజు వే ఉండడంతో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కైవల్య నది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

# గూడూరు డివిజన్

## నారాయణలో ఏఐ డ్రైవెన్ నెట్వర్క్ సెంటర్ ప్రారంభం



గూడూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త: నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, గూడూరులో జూనిపర్ నెట్వర్క్స్ ఆధ్వర్యంలో ఆధునిక జూనిపర్ ఏఐ డ్రైవెన్ నెట్వర్క్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ 22వ తేదీన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు బీఎస్ఎన్ఎల్, ఏజీఎం కళైమణి, నాయుడుపేట బీఎస్ఎన్ఎల్ ఏజీఎం లక్ష్మి, అతిథులు డాక్టర్ బి. దత్తాత్రేయ శర్మ, డైరెక్టర్ ఎన్ఇపిసి, డాక్టర్ కె.వి.ఎస్.రెడ్డి డీన్ (ప్లానింగ్ డెవలప్మెంట్) ఎన్ఇపిసి ప్రారంభోత్సవం నిర్వహించారు. కళైమణి, లక్ష్మి మాట్లాడుతూ ఏఐ సాంకేతిక పరిజ్ఞానం నెట్వర్క్ రంగంలో పెద్ద మార్పు తీసుకువస్తోంది. సురక్షితమైన, నిరంతర నెట్వర్క్ కనెక్టివిటీని ఎలా అందించాలో నేర్పడమే లక్ష్యం. డీన్ డాక్టర్ కె.వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ ఏఐ ఆధారిత నెట్వర్కింగ్ విద్యా సంస్థల్లో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్‌కు మార్గం సుగమం చేస్తుంది. డైరెక్టర్ డాక్టర్ బి.దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ ఇది మా క్యాంపస్ను డిజిటల్ లెర్నింగ్లో ముందడుగు వేయిస్తుంది అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రవి ప్రసాద్ మాట్లాడుతూ జూనిపర్ ఏఐ డ్రివెన్ నెట్వర్క్ ప్రారంభం మా విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఒక కొత్త అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన పెంపొందించడంలో ఒక ముఖ్య ఘట్టంగా నిలుస్తుందని అధ్యాపకులు ఈ.రమేష్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ కొండారెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణముఖి నదిని పరిశీలించిన తహశీల్దార్

కోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా కోట మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం గూడలి వద్ద స్వర్ణముఖి నదికి నీటి ప్రవాహం పెరిగింది. తహశీల్దార్ కె.జయజయరావు స్వర్ణముఖి నదిని పరిశీలించారు. ప్రవాహం ఎక్కువైతే కోట-నాయుడుపేట మార్గంలో రాకపోకలను నిలిపివేయాలని పోలీసులకు సూచించారు. వంతెనకు ఇరువైపులా పోలీసులు కాపలాగా ఉండాలని ఎస్ఐ పవన్‌కుమార్‌కు సూచించారు. అక్కడి నుంచి ఊనుగుంటపాలెం, రుద్రవరం గ్రామాల మధ్య మామిడికాలువ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పరిశీలించారు. ఆ రెండు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. తహశీల్దార్ వెంట ఎస్ఐ పవన్‌కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

## తుఫాన్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి : నేదురుమల్లి



వెంకటగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త: తుఫాను పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రవికుమార్‌రెడ్డి తెలిపారు. ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, ప్రజల భద్రత కోసం ముందస్తు రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహాయాన్ని అందించి ఆదుకోవాలని తెలియజేశారు.

## స్వర్ణముఖి నదిపై కాజ్‌వేను పరిశీలించిన జిల్లా ఎస్పీ



పెళ్లకూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త : అల్పపీడన ప్రభావం కారణంగా తిరుపతి జిల్లాలో గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు తెలిపారు. బుధవారం నాడు పెళ్లకూరు మండలంలోని స్వర్ణముఖి నదిపై కాలవ కూరుకి వెళ్లే రహదారి వంతెన నీట మునగడంతో ముందుగానే ప్రమాదాన్ని పసికట్టిన పోలీసులు రహదారికు అడ్డంగా భారీకేట్లు ఉంచి రాకపోకలు నిషేధించారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు బుధవారం నాడు సంఘటనా స్థలానికి చేరుకుని కాజ్‌వేను పరిశీలించారు. డయల్ 112 పోలీస్ వాట్సాప్ నంబర్ :8099999970. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు తో పాటు నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు సీఐ సంగమేశ్వర రావు, మండల తహసిల్దార్ హరికృష్ణ ఎస్సై నాగరాజు ఉన్నారు.

## మూగజీవాలను బలి తీసుకుంటున్న ట్రాన్స్‌ఫార్మర్



గూడూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నోరులేని మూగజీవాలు కంచలేని ట్రాన్స్ ఫారం వద్దకు వెళ్లి విద్యుత్ షాక్‌తో చనిపోతున్నాయి. గూడూరులోని సాదుపేట సెంటర్‌లో నడి రోడ్డుపై నివాసాల మధ్య ట్రాన్స్ ఫారం ఉంది. నిత్యం వాహనాలు రాకపోకలు మరియు అదే మార్గంలో జిల్లా పరిషత్ బాలికల, బాలుర, హైస్కూల్స్ ఉన్నాయి. ప్రతినిత్యం అధికారులు ప్రభుత్వ సంబంధిత కార్యాలయాలకు అదే మార్గంలో వెళుతుంటారు, పాదా చారులతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం విద్యుత్ అధికారులు అక్కడ ట్రాన్స్ ఫారం చుట్టూ సేఫ్టీ గా గోడ కట్టేందుకు మెటీరియల్ అక్కడికి చేర్చడం కొంతకాలానికి కట్టకుండానే మళ్లీ ఆ మెటీరియల్ తీసుకెళ్ళిపోవడం జరుగుతూ ఉంది. ఇప్పటికైనా సంబంధం అధికారులు వెంటనే ఆ ట్రాన్స్ ఫారంకు రక్షణ గోడ లేకపోతే వేరే ప్రాంతానికి మార్చే ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## జేసిబి సహాయంతో నీటి నిల్వను తొలగింపు

గూడూరు రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త: గత రెండు రోజులుగా విపరీతంగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా గూడూరు మండలం చెన్నూరు గ్రామంలోని రామలింగయ్య కాలని ఎస్టి కాలనీల నందు రోడ్లపై నీరు నిలబడి ఇళ్లలోకి నీరు వస్తుండటంతో శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళి వారి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి జేసిబి సహాయంతో తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిల్వ నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు యేరమాపు హేమకుమార్ రెడ్డి, కోలా అశోక్, చెన్నూరు కృష్ణ మూర్తి, గోవింద, రాజేంద్ర, ఉమ, వెంకటేష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# స్వామి అమ్మవార్లకు బిల్వ,కుంకుమార్చనలు



శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం కార్తీక మాసం సందర్భంగా స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చనలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా స్థానిక సంప్రదాయం మేరకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాలను 27రోజుల పాటు నిర్వహించుటకు నిర్ణయించారు. వేదపండితులను వివిధ వేదపాఠశాలల నుంచి రప్పించారు. ఈ సందర్భంగా సహస్రలింగేశ్వరుని సన్నిధికి ఎదురుగా కార్యక్రమాలను నిర్వహించారు. హోమాలు జరిపి కలశ స్థాపన గావించారు. స్వామి అమ్మవార్లను కలశంలో ఆవాహన గావించారు. తరువాత ఆలయ ప్రధాన అభిషేక గురుకుల్, నిరంజన్ గురుకుల్ పూజలు నిర్వహించగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రతి రోజూ స్వామి గర్భగుడి ఎదురుగా బిల్వార్చనలు, అమ్మవారి గర్భగుడి ఎదురుగా కుంకుమార్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**వేదపండితులకు పట్టు వస్త్రాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న అర్చనల కార్యక్రమాల్లో బోళాశంకరుడు వాయులింగేశ్వరునికి ప్రీతిపాత్రమైన బిల్వదళాలతో పూజలు నిర్వహించగా అమ్మవారికి కుంకుమార్చనలు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితులు శివసహస్రనామార్చనను, అమ్మవారి సహస్రనామార్చనలను పఠించారు. ఈ సందర్భంగా వేదపండితులకు ఆలయ ఇఒ కెవి డి.బాపిరెడ్డి పట్టు వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ వేదపండితులు మారుతీశర్మ, శ్రీనివాస శర్మ, సంగమేశ్వరశర్మ, విశ్వనాథ్‌శర్మ, అవినాష్ శర్మ, హేమంత్‌శర్మ, కృష్ణమాచార్యులు, చైతన్య, జిష్ణు, సీనియర్ వేదపండితులు చంద్రశేఖర్ శాస్త్రిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి సంకల్పం చేయగా, ఏర్పాట్లును ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో పొంగిపొరలుతున్న వాగులు





వెదురుకుప్పం, అక్టోబర్ 22 ప్రభాతవార్త : గత రెండు రోజులుగా మండల పరిధిలో కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు నిండి వాగులు పొంగి పొరలడంతో కొన్నిచోట్ల రోడ్డు వంతనలపై ప్రమాదకరంగా ప్రవహించడంతో ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం ఏర్పాడి ప్రజలు ఇబ్బందులు పవడవలసి వచ్చింది. మండలంలోని మద్దెలవంక నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో తగేళ్ళిమిట్ట సమీపంలో ద్విచక్రవాహనాలు, ఆటోలు వెళ్ళడం కష్టతరంగా మారింది. అలాగే గుండుపల్లె సమీపంలోని వాగు, అళ్ళమడుగు సమీపంలో వాగు రోడ్డుపై ప్రవహించడంతో మండల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పాడిందని చెప్పావచ్చు. పెద్ద స్థాయిలో వర్షం కురువడంతో రైతులు చేసిన పంటలు నీటమునిగి నష్టపోయారు. మండలంలోని బ్రాహ్మణపల్లె పంచాయితీ పరిధిలోని కమ్మకండిగలో నివాస ప్రాంతంలో వర్షపు నీరు చెరడంతో కొన్నిఇండ్లు కొంతమేర వర్షపునీరు చేరిందని స్థానికులు వాపోయారు. రైతులు చేసిన పంటలు నీటమునిగి నేల పాలు కావడంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్ర పర్యటన చేసి పంటల నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. మండలంలో గుండుపల్లె, తంగేళ్ళిమిట్ట సమీపంలోని వాగులు ఉధృతిగా ప్రవహిస్తున్నాయని ప్రయాణికులు వేరే ఇతర మార్గాల ద్వారా సురక్షింతంగా ప్రయాణాలు చేయలసి ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. వర్షం పరిస్థితిని బట్టి ప్రజలు జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కార్తీక మాసం పూజలకు శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త: పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాహస్తీశ్వరాలయాన్ని కార్తీక మాసానికి ముస్తాబు చేసామని ఇఒ డి.బాపిరెడ్డి మంగళవారం వివరించారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించి శ్రీకారం చుట్టారు. కార్తీక మాసం 'సోమవారాల్లో' అత్యధిక రద్దీ ఉంటుంది. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇఒ వివరించారు. ఈ నెల 27న మొదటి కార్తీక సోమవారం నిర్వహిస్తామని ఆరోజు స్వామి అమ్మవార్లను అంబారి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఆలయంలోని కోట మండపం వద్ద బంగారు ఆకాశ నంది ఎదురుగా ఆకాశ దీపాన్ని వెలిగించబడు తుందన్నారు. ఈనెల 25న నాగుల చవితి నిర్వహించబడుతుందన్నారు. ఈనెల 27న స్కందషష్టి,27న మొదటి కార్తీక సోమవారం వస్తుందన్నారు. వచ్చే నెల 2న 2వ కార్తీక సోమవారం అంబారి ఉత్సవం, చిన్ననంది సేవలను నిర్వహిస్తామన్నారు. 9న కార్తీకసోమవారం 3వ వారం నిర్వహించబడుతుందన్నారు.

**25న నాగుల చవితి:**

కాగా ఆలయంలో కార్తీక మాసంలో కార్యక్రమాల్ని వివరిస్తూ ఈ నెల 25న నాగుల చవితి నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీపావళి తరువాత ఐదవ రోజు వచ్చే నాగుల చవితి ఎంతో ముఖ్యమన్నారు. అందుకే నాగుల పుట్ట వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశామన్నారు. అలాగే ప్రత్యేక పూజలు కూడా ఏర్పాటు చేసినట్లు ఇఒ వివరించారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా కార్తీక మాసంలో దర్శనాలు, ఏర్పాట్లు చేశామని వివరించారు.

## శివయ్య సన్నిధిలో కార్తీక మాస... ఆకాశ దీపం



శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం శోభ చోటు చేసుకుంది. బుధవారం శివయ్య సన్నిధిలో కోట మండపం వద్ద ఆకాశ దీపం వెలిగించి శ్రీకారం చుట్టారు. ఆకాశ దీపాన్ని ఆలయ ఇఒ బాపిరెడ్డి,డెప్యూటి ఇఒ ఎన్‌ఆర్ కృష్ణారెడ్డి దంపతులు దీపాన్ని వెలిగించారు. వచ్చే నెల 20 వరకు కార్తీక మాసం నిర్వహించబడుతుందన్నారు. ఇక కార్తీక మాసం నాలుగు సోమవారాల్లో ఆలయంలో దర్శనాల సమయాలను మార్చినట్లు వివరించారు. మూడవ కాలాభిషేకం ఉదయం 10గంటలకు దేవస్థానం నిర్వహిస్తామన్నారు. కాగా నాల్గవ కాలాభిషేకం మధ్యాహ్నం 3.30గంటలకు జరుపుబడుతుందని వివరించారు. ఆకాశదీపం వెలిగింపు కార్యక్రమంలో ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు, సిఎస్‌ఓ నాగభూషణం యాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

## పొంగి పొర్లుతున్న వరవ కాలువలు...రాకపోకలు బంద్



బుచ్చినాయుడు కండ్రిగ, అక్టోబరు 22 ప్రభాతవార్త: అల్పపీడనం ప్రభావంతో మండలంలో రెండు రోజులుగా ఎడ తెరిపి లేకుండా వర్షం కురుస్తున్నాయి. దీంతో పౌర జీవనం స్తంభించి వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు స్తంభించాయి. ఉబ్బలమడుగు డ్యాంని తహసీల్దార్, ఇరిగేషన్ ఏఈ, సిబ్బంది పరిశీలించారు. మండలంలోని అలత్తూరు పరిధిలో పంది కాలువ, సుబ్రహ్మణ్యేశ్వర పురం ఎస్టీ కాలనీకి వెళ్లే దారి వంక, అదే విధంగా కొత్తకండ్రిగ గ్రామం వద్ద వాగులో ఉధృతంగా వర్షపునీరు ప్రవహించడంతో గ్రామాలకు వెళ్లే రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో పోలీసు పహారాతో పాటు తహసీల్దార్ సహకారంతో వీఆర్‌వోలు ఎక్కడా కూడా సమస్యలు రాకుండా చూసుకోవాలని గ్రామస్తులతో పాటు చర్యలు తీసుకున్నారు. అలత్తూరు గ్రామానికి వెళ్లే దారిలో పొడవునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో స్థానిక గ్రామస్తుల సహాయంతో పోలీసులు జేసీబీ ద్వారా ఆ గుంతలను పూడ్చి వేశారు.

## గణనాధుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి

కాణిపాకం, అక్టోబర్ 22 ప్రభాతవార్త: ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజాత బుధవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సులో ఎన్.ఎస్.యు అసిస్టెంట్ ప్రొఫెసర్



తిరుపతి విద్య, అక్టోబర్ 22 ప్రభాతవార్త: తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కుమార్ బాగేవాడిమఠ్ ఇండోనేషియాలోని బాలిలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు. గ్లోబల్ సంస్కృత ఫోరం, భారత్,ఐజిబి సుగ్రీవా స్టేట్ హిందూ యూనివర్సిటీ,డెన్‌పసర్, యాయాసన్ ధర్మ స్థాపనం, ఇండోనేషియాతో కలిసి ఈ సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సులో సమకాలీన విద్య వర్సెస్ ప్రాచీన భారతీయ విద్యా వ్యవస్థ తులనాత్మక విశ్లేషణ అనే అంశంపై డా.కుమార్ ఒక ప్రెజెంటేషన్ ఇచ్చారు. భారతీయ జ్ఞాన వ్యవస్థను,సంస్కృతం జ్ఞానానికి ఎలా గమ్యస్థానంగా ఉందో ఆయన వివరించారు. వీసీ ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి ఆయన కృషిని అభినందించారు. ఎన్.ఎస్.యు అధికారులు, అధ్యాపకులు డా.కుమార్‌ను అభినందనలు తెలియజేశారు.

## ఎడతెరిపి లేని కురుస్తున్న వర్షాలు...మల్లెమడుగు రిజర్వాయర్‌కు జలకళ



రేణిగుంట అక్టోబర్ 22 ప్రభాతవార్త : బంగాళాఖాతంలో నైరుతి దిశగా ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రేణిగుంట మండలంలో గత రెండు రోజులుగా భారీ నుండి అతి భారీ వర్షాలు కుండపోతగా కురుస్తున్నాయి. మండలంలోని పలు గ్రామాలు, పట్టణంలోని పలు వీధులు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మండలంలోని జి పాలెం పంచాయితీ కుర్రకాలవ పద్మా నగర్, జగనన్న కాలనీ, అడుసు పాలెం జగనన్న కాలనీ లలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరుకుంది. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా జిపాలెం పంచాయితీ కుర్రకాలవ సమీపంలో కలుజును ఓ రియల్టర్ ఆక్రమించి అడ్డంగా గోడను నిర్మించడంతో పంచాయతీలోని పద్మానగర్ పూర్తిగా నీట మునిగిందని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో రవి,డిఎస్పి శ్రీనివాసరావు, అర్బన్ సీఐ జయచంద్ర, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, అర్బన్ ఎస్సై నాగరాజు, గాజులమండ్యం ఎస్సై సుధాకర్, తమ సిబ్బందితో ముంపు ప్రాంతాలను సందర్శించారు. ఇళ్లలోకి నీళ్లు చేరిన కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఆహార పొట్లాలను అందజేశారు. నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోయే వరకు ఆ మార్గాల్లో ప్రయాణించవద్దని డీఎస్పి శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రేణిగుంట మండలంలోని మల్లెమడుగు రిజర్వాయర్‌కు ఎగువ ప్రాంతాల నుండి విపరీతంగా వరద నీరు చేరుకోవడంతో ప్రాజెక్టు జలకళ ను సంతరించుకొని నిండుకుండను తలపిస్తోంది. డ్యాం సామర్థ్యం 0.81 టీఎంసీలు కాగా బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు 0.0865 టీఎంసీల నీరు డ్యాం చేరుకుంది. ప్రస్తుతం ఇన్ఫ్లో650 క్యూసెక్కుల డ్యాంకు వస్తుంది. బుధవారం రాత్రికి తిరుమల గోగర్భం డ్యాం గేట్లు ఎత్తితే డ్యాం గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. సాయంత్రం తిరుపతి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మౌర్య, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, అడిషనల్ ఎస్పి రవి మనోహరాచారి, రేణిగుంట తాహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, అర్బన్ సీఐ జయచంద్ర, రూరల్ సీఐ మంజునాథరెడ్డి,మల్లెమడుగు రిజర్వాయర్ స్థితిగతులను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కుర్ర కాలువ వద్ద కలుజు అడ్డంగా నిర్మించిన గోడను తొలగిస్తామని రేణిగుంట తాహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి విలేకరుల సమక్షంలో తెలిపారు.